RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 298 గురువారం 29 - 05 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్రమంత్రి సీరియస్ వార్నింగ్!



**కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలతో పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి అసహనం**

**అనుమతి లేకుండా ప్రెస్ మీట్లు పెడితే కఠిన చర్యలని స్పష్టం**

**పార్టీ కార్యాలయాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వాడొద్దని సూచన**

**బీజేపీ బాధ్యత గల పార్టీ అని, ప్రజల పక్షాన నిలవాలని పిలుపు**

తెలంగాణలోని పార్టీ నేతల తీరుపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బుధవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలతో పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇకపై ఇటువంటి ధోరణులను సహించేది లేదని, గీత దాటితే కఠిన చర్యలు తప్పవని ఆయన గట్టిగా హెచ్చరించారు.పార్టీ కార్యాలయాన్ని కొందరు తమ వ్యక్తిగత అవసరాలకు, ప్రచారాలకు వాడుకుంటున్నారని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని - మిగతా 2 లో

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



- గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు
- కేసీఆర్ ఫ్యామిలీలోని వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు
- తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నాం
- ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం

బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు.పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు - మిగతా 2 లో

## కొత్త పార్టీ వార్తలపై తీవ్రంగా స్పందించిన కవిత



**ఒక పత్రికపై ఆగ్రహం**

**కొత్త పార్టీ ఏర్పాటు వార్తలను ఖండించిన ఎమ్మెల్సీ కవిత**

**సోషల్ మీడియా కథనాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కవిత**

**తనను సంప్రదించకుండా వార్తలు రాశారని ఓ పత్రికపై ఫైర్**

**అది జర్నలిజమా లేక శాడిజమా అంటూ ఎక్స్‌లో ఘాటు వ్యాఖ్య**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంతంగా రాజకీయ పార్టీ పెట్టబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై ఆమె స్పందించారు. ఈ ఊహాగానాల్లో ఎటువంటి నిజం లేదని స్పష్టం చేస్తూ, ఒక దినపత్రికలో వచ్చిన కథనం క్లిప్పింగ్‌ను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. "కనీసం నన్ను సంప్రదించకుండా ఈ వార్త రాసిన పత్రికది జర్నలిజమా?? శాడిజమా?" అంటూ ఆమె ప్రశ్నించారు. - మిగతా 2 లో

## త్రికరణ శుద్ధితో కార్యాచరణ చేసిన వ్యక్తి ఎన్టీఆర్




- తెలుగు సంస్కృతి, సినిమా, సామాజిక సేవల్లో ఎన్టీఆర్ ది చెరగని ముద్ర అని కితాబు
- ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపు
- జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్

దివంగత స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాలలో టీడీపీ నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పిస్తున్నారు ఈ సందర్భంగా జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ చరిత్ర అజరామరం అని అన్నారు. త్రికరణ శుద్ధితో చేసే ఏ కార్యమైనా సత్ఫలాన్ని ఇస్తుందని తాను విశ్వసిస్తానని.. అటువంటి త్రికరణ శుద్ధితో కార్యాచరణ చేసిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అన్నారు. మనసు, - మిగతా 2 లో

## బీఆర్ఎస్ అనవసరంగా విమర్శలు చేస్తోంది

- కడపలో టీడీపీ మహానాడు
- సముద్రంలోకి వృథాగా పోయే నీటిని సద్వినియోగం చేసుకుంటే తెలంగాణకు కూడా ప్రయోజనం
- పోలవరం గురించి మాట్లాడిన చంద్రబాబు
- తెలంగాణలో ప్రాజెక్టులు నిర్మిస్తే తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదని వెల్లడి
- ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు



టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు రెండో రోజున ఈ ఎన్నిక జరిగింది. పార్టీ ఎన్నికల అధికారి వర్ల రామయ్య ఈ మేరకు ప్రకటన చేశారు. మహానాడు వేదికగా, టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధి, ప్రజ సంక్షేమమే తన ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. తన అంతిమ లక్ష్యం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రగతిపథంలో నడిపించడమేనని పునరుద్ఘాటించారు. బహుళా ర్థసాధక పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి జాతికి - మిగతా 2 లో

## కన్నుల పండుగగా 'మహానాడు'

- 10 తీర్మానాలకు ఆమోదం
- టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నిక
- 'మహానాడు'లో ప్రమాణ స్వీకారం
- 30 ఏళ్ల నుంచి టీడీపీ అధ్యక్షుడిగా చంద్రబాబు
- 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు
- కడపతో కలుపుకుని ఇప్పటి వరకు 25 మహానాడులు నిర్వహించారు
- స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా టీడీపీ నేతల ఘన నివాళులు
- గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల వెల్లడి
- రాష్ట్ర సమగ్రాభివృద్ధి, తెలుగుజాతి కీర్తి ప్రతిష్ఠలే లక్ష్యమని పునరుద్ఘాటన




ఎన్టీఆర్ అంకురార్పణ చేసిన తెలుగుదేశం జెండా శాశ్వతంగా ఉంటుందని పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో %ూ%4 ద్వారా పేదరికం లేని సమాజం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని చెప్పారు. పార్టీ భవిష్యత్ తరానికి బలమైన పునాదులు వేస్తున్నామన్న చంద్రబాబు పార్టీలోని కోవర్టులకు మహానాడు వేదికగా గట్టి హెచ్చరిక చేశారు. రెండోరోజు మహానాడులో 10 తీర్మానాలు ఆమోదించారు.తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు రెండో రోజు ఎన్టీఆర్ స్మరణతో మార్మోగింది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మహానాడు వేదికపై చంద్రబాబు, లోకేశ్, ఇతర నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. తెలుగువాడి గుర్తింపును, పౌరుషాన్ని చాటిచెప్పడమేగాకుండా సంక్షేమానికి అసలైన నిర్వచనం ఎన్టీఆరేనని చంద్రబాబు కీర్తించారు. టీడీపీ ప్రయాణం శాశ్వతమని, పార్టీ ప్రస్థానానికి ఎదురుఉండబోదని స్పష్టం చేశారు.

విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత నేత శ్రీ నందమూరి




తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా తెలుగు ప్రజలు ఆయనను స్మరించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కడపలో జరిగిన మహానాడు వేదికగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ ఆశయాలను, చంద్రబాబు దార్శనికతను, నారా లోకేశ్ యువ నాయకత్వాన్ని కొనియాడుతూ ప్రసంగించారు. తెలుగుజాతి విశ్వఖ్యాతిని మరింత ఇనుమడింపజేయడమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని - మిగతా 2 లో

## వరి మద్దతు ధర పెంచిన కేంద్రం

- ఖరీఫ్ సీజన్‌లో వరి మద్దతు ధర పెంచిన కేంద్రం
- క్వింటాల్ వరి మద్దతు ధర రూ.69 మేర పెంచుతూ కేబినెట్ నిర్ణయం
- 2025-26 మార్కెటింగ్ సీజన్ కోసం 14 కీలక ఖరీఫ్ పంటల
- కనీస మద్దతు ధరలను పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం
- రైతులకు వారి ఉత్పత్తి వ్యయం కంటే, ఎక్కువ మార్జిన్ ఉండేలా కేంద్రం నిర్ణయం తీసుకునే ఛాన్స్


2లో

# మొదటిపేజీ తరువాయి

## కొత్త పార్టీ వార్తలపై తీవ్రంగా స్పందించిన కవిత

ప్రస్తుతం కవిత చేసిన ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.కొంతకాలంగా తెలంగాణ జాగృతి సంస్థను బలోపేతం చేసే దిశగా కవిత అడుగులు వేస్తున్నారు. జాగృతికి అనుబంధ సంఘాలను వరుసగా ప్రకటించడం, సంస్థ కార్యకలాపాలను విస్తరించడం వంటి పరిణామాలతో ఆమె కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది.వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ అనంతరం పార్టీ అధ్యక్షుడు, తన తండ్రి కేసీఆర్‌కు ఆమె ఒక లేఖ రాయడం, ఆ తర్వాత అమెరికా పర్యటనకు వెళ్ళే ముందు జాగృతి అనుబంధ సంఘాల బాధ్యులను ప్రకటించడం వంటివి ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చాయి.సామాజిక మాధ్యమాల్లో అయితే ఏకంగా పార్టీ పేరు కూడా ఖరారైందని, కేసీఆర్ పంపిన దూతలతో కవిత జరిపిన మంతనాలు విఫలమయ్యాయని కథనాలు వెలువడ్డాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన కవిత తన కొత్త పార్టీని ప్రకటిస్తారంటూ విస్తృతంగా వార్తలు వచ్చాయి. అయితే, ఈ కథనాలన్నింటినీ కవిత ఖండించారు. తనను సంప్రదించకుండా అవాస్తవాలు ప్రచురించడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు.

## వరి మద్దతు ధర పెంచిన కేంద్రం



రైతులకు శుభవార్త. 2025-26 మార్కెటింగ్ సీజన్ కోసం 14 కీలక ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను (ఎంఎస్?పీ) పెంచుతూ కేంద్ర కేబినెట్? నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా క్వింటాల్ వరి మద్దతు ధరను రూ.69 మేర పెంచింది. తాజా పెంపుతో క్వింటాల్ వరి మద్దతు ధర రూ.2,369కి చేరింది.

**ఏ పంటకు ఎంతంటే?**

రైతులు తమ ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలను నిర్ధరించుకోవడానికి, కొత్త పంటలు వేయడానికి ముందు కేంద్ర ప్రభుత్వం ఏటా ఖరీఫ్? పంటల ఎంఎస్?పీని సవరిస్తూ ఉంటుంది. అందులో భాగంగా ఈ ఏడాది ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ముఖ్యంగా నైజర్ సీట్? (క్వింటాల్?కు రూ.820), రాగి (క్వింటాకు రూ.596), పత్తి (క్వింటాకు రూ.589), నువ్వులు (క్వింటాకు రూ.579) చొప్పున నిర్ణయించింది.పప్పు ధాన్యాలు కందిపప్పు ధరను రూ.450కు, పెసరపప్పు? ధరను రూ.86కు, మినపప్పు ధరను రూ.400కు పెంచింది.ఇక నూనె గింజల కనీస మద్దతు ధర (ఎంఎస్?పీ) విషయానికి వస్తే, వేరుశెనగ (రూ.480), పొద్దుతిరుగుడు (రూ.441), సోయాబీన్? (రూ.436) చొప్పున పెంచారు. పత్తి కనీస మద్దతు ధర రూ.589కి పెరిగింది.2018-19 కేంద్ర బడ్జెట్?లో అఖిల భారత సగటు ఉత్పత్తి వ్యయం కంటే, కనీసం 1.5 రెట్లు కనీస మద్దతు ధర ఉండేలా చర్యలు తీసుకుంటామని కేంద్రం ప్రకటించింది. అందుకు అనుగుణంగానే ఈ 2025-56 మార్కెటింగ్ సీజన్ కోసం ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను పెంచింది కేంద్ర కేబినెట్.

ఆ పంటలకు మార్జిన్ ఎంతంటే?

రైతులకు వారి ఉత్పత్తి వ్యయం కంటే, ఎక్కువ మార్జిన్ ఉండేలా కేంద్రం నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా సజ్జ (63 శాతం), మొక్కజొన్న (59 శాతం), కంది (59 శాతం), మినపప్పు (53 శాతం) మార్జిన్ ఉంటుందని అంచనా. మిగిలిన పంటలకు కనీస ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం ఎక్కువ మార్జిన్ ఉంటుందని అంచనా."ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం పప్పు ధాన్యాలు, నూనె గింజలు, పోషక తృణధాన్యాలను కాకుండా ఇతర పంటల సాగును బాగా ప్రోత్సహిస్తోంది. ఆ పంటలకు అధిక ఎంఎస్?పీని అందిస్తోంది" అని కేంద్రం తెలిపింది.

**వడ్డీ రాయితీ కూడా**

కేంద్ర కేబినెట్ రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లు కేటాయించింది.

రోడ్లకు నిధులు కేటాయింపు

బద్వేలు-నెల్లూరు 4 వరుసల రోడ్డుకు రూ.3,653 కోట్లు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే రత్లాం-నగడ రైల్వే మార్గాన్ని 4 వరుసలుగా మార్చేందుకు, వార్ధా-బల్లార్షా రైల్వే మార్గాన్ని 4 వరుసలుగా మార్పు చేసేందుకు కేంద్రం నిర్ణయించింది.

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89% పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు.ఇంకా సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే.. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు.ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకు మాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటున్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మరోసారి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

### మొదటిపేజీ తరువాయి

వారు స్పష్టం చేశారు.

**పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ మంత్రి**

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, "తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని మహోన్నత శిఖరాలపై నిలబెట్టిన మహనీయుడు అన్న ఎన్టీఆర్. మరణించినా తెలుగుజాతి గుండెచప్పుడుగా నిలిచారు. అనితరసాధ్య చరితను సృష్టించిన ప్రజానాయకుడు. తెలుగు గడ్డపైనే కాక యావత్ దేశంలో తెలుగు పతాక కీర్తిని రెపరెపలాడించారు. నిబద్ధత, నిజాయితీకి నిలువెత్తు స్వరూపం ఆయన. తెలుగుజాతి చరిత్రను తిరగరాసి, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారం అందించిన మహోన్నతుడు. ఆయన నటించిన ప్రతి చిత్రం సంచలనమే, ఆయన రాజకీయం రారాజకీయమే. అటువంటి యుగపురుషునికి ఘన నివాళి అర్పిద్దాం" అని అన్నారు.

**నక్కా ఆనంద్ బాబు, ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యుడు**

స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని ప్రపంచవ్యాప్తంగా పండుగలా జరుపుకుంటున్నామని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు అన్నారు. 1982 మార్చి 29న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. సామాన్యులకు అందని ద్రాక్షలా ఉన్న రాజకీయాన్ని అందరికీ చేరువ చేసి, సామాజిక న్యాయం అందించిన ఘనత ఎన్టీఆర్‌దేనని కొనియాడారు. "పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అందించడమే ధ్యేయంగా సంక్షేమ అధ్యాయానికి ఆయన శ్రీకారం చుట్టారు. తెలుగుజాతికి, తెలుగు భాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు," అని ఆనంద్ బాబు తెలిపారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్, ఇతర పక్షాలను ఏకం చేసి పోరాడిన యోధుడిగా ఎన్టీఆర్‌ను అభివర్ణించారు.చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక తెలుగుజాతి కీర్తి విశ్వవ్యాప్తమైందని అన్నారు. "హైదరాబాద్‌ను సిలికాన్ వ్యాలీగా మార్చారు. హైటెక్ సిటీ, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలను తీసుకొచ్చారు. బిల్ గేట్స్, బిల్ క్లింటన్ వంటి ప్రపంచ నేతలను రాష్ట్రానికి రప్పించారు" అని వివరించారు. ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ వంటి సంస్థల ప్రశంసలు అందుకున్నారని, దావోస్ సదస్సుల ద్వారా పెట్టుబడులు ఆకర్షించారని గుర్తుచేశారు. ఎన్నారై టీడీపీ విభాగం ద్వారా తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటారని అన్నారు.తండ్రి ఆశయాలకు అనుగుణంగా నారా లోకేశ్ తెలుగుజాతి కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో పెంచుతున్నారని తెలిపారు. ఐటీ చదివిన లక్షలాది మంది విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడ్డారని, విదేశాల్లో చదువుకున్న ప్రతి నలుగురు భారతీయుల్లో ఒకరు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారంటే దానికి చంద్రబాబే కారణమని అన్నారు. లోకేశ్ పాదయాత్ర ద్వారా యువత సమస్యలు తెలుసుకుని, 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నారని, ఆయన ఆధ్వర్యంలో తెలుగుజాతి కీర్తి మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**నన్నూరి నర్సిరెడ్డి, టీటీడీ పాలకమండలి సభ్యుడు**

టీటీడీ పాలకమండలి సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బలాన్ని నమ్ముకుని ముందుకు సాగుతోందని, కార్యకర్తలే పార్టీకి ఇంధనమని అన్నారు. "మా తెలంగాణలో మాకు ముక్కోడు, మీ ఏపీలో మీకు తిక్కోడు పోయాడు" అంటూ పరోక్షంగా వ్యాఖ్యానించారు. "ఢిల్లీ పురవీధుల్లో తగ్గుతున్న తెలుగువాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. సాంఘిక దురాచారాలను రూపుమాపి, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచారు. భారత పార్లమెంటులో టీడీపీకి కీలక భూమిక ఉందని నిరూపించారు" అని తెలిపారు. 20 ఏళ్ల క్రితం చంద్రబాబు తెచ్చిన జీనోమ్ వ్యాలీ కరోనా సమయంలో వ్యాక్సిన్ అందించిందని, ఆయన దూరదృష్టికి ఇది నిదర్శనమని అన్నారు.

**కూన రవికుమార్, యూసీ చైర్మన్, అముదాలవలస ఎమ్మెల్యే**

అముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, "ఉత్తరాంధ్రను ఉత్తి ఆంధ్రగా మార్చిన ఘనుడు జగన్ రెడ్డి. నేడు చంద్రబాబు సారథ్యంలో ఉత్తమ ఆంధ్రగా తయారవుతోంది. ఉత్తరాంధ్ర అంటే వెనుకబాటుతనం కాదు, అదొక మహోద్యమం," అని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాకే ఉత్తరాంధ్రలో ప్రాజెక్టులు రూపుదిద్దుకున్నాయని, 60 శాతం భూమికి సాగునీరు అందిందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారని, మంత్రులు జగన్ అరాచకాలకు వత్తాసు పలికారని విమర్శించారు. హుద్‌హుద్ తుఫాను సమయంలో చంద్రబాబు విశాఖలోనే ఉండి సహాయక చర్యలు పర్యవేక్షించారని గుర్తుచేశారు. విశాఖను ఆర్థిక రాజధానిగా, ఐటీ హబ్‌గా మార్చేందుకు చంద్రబాబు కృషి చేస్తే, వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు.

**కాలువ శ్రీనివాసులు, పొలిట్ బ్యూరో సభ్యుడు**

పొలిట్ బ్యూరో సభ్యుడు కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ, కడప మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. "అన్నగారు అధికారంలోకి వచ్చాక రాయలసీమ, తెలంగాణ, ఉత్తరాంధ్ర వంటి వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. నవ్యాంధ్రలో అమరావతి అభివృద్ధి చెందుతూనే, వెనుకబడిన ప్రాంతాలపై ఎన్డీయే ప్రభుత్వం దృష్టి సారిస్తుంది" అని తెలిపారు. పట్టిసీమ ద్వారా రాయలసీమకు నీరందించారని, అనంతపురం జిల్లాలో వేసవిలోనూ నీరు నింపిన ఘనత చంద్రబాబుదని అన్నారు.చంద్రబాబు నాయకత్వంలో రాయలసీమ అభివృద్ధి పథంలో పయనిస్తోందని, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా లోకేశ్ గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని, పవన్ కల్యాణ్ సారథ్యంలో పంచాయతీలు




అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. రాయలసీమలో ఫ్యాక్షన్‌ను అంతం చేసి, అభివృద్ధి చేసి చూపించిన ఘనత చంద్రబాబుదేనని ఉద్ఘాటించారు.

**ఎం.ఎస్. రాజు, మడకశిర శాసనసభ్యుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు**

మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ, 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు రాజధాని లేని పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలు, ఉద్యోగుల జీతాలు సకాలంలో అందించారని గుర్తుచేశారు. పట్టిసీమ ద్వారా పంటలకు నీరందించి, పోలవరం పనులను 72 శాతం పూర్తిచేశారని తెలిపారు. "ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన దుర్మార్గుడు రాష్ట్రాన్ని నాశనం చేశాడు. వారు ఎక్కడైతే నాశనం చేశారో అక్కడి నుండే చంద్రబాబు అభివృద్ధి, పునర్నిర్మాణం ప్రారంభించారు" అని విమర్శించారు.తాను ఎలాంటి గాడ్‌ఫాదర్‌లు లేకుండా, కష్టపడి ఈ స్థాయికి వచ్చానని, చంద్రబాబు, లోకేశ్ తనను ప్రోత్సహించారని అన్నారు. దళిత కుటుంబంలో పుట్టిన తనకు టీటీడీ బోర్డు సభ్యుడిగా అవకాశం కల్పించి ఆత్మగౌరవాన్ని నిలిపారని కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ నేతల బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు.

**గౌతు శిరీష, ఎమ్మెల్యే**

ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఊపిరి పోసిన టీడీపీ 40 ఏళ్లుగా తెలుగువారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని అన్నారు. "సీఎం పదానికి సరైన అర్థం సీబీఎన్ అని పేరు తెచ్చుకున్నారు. ఎన్ని సమస్యలు వచ్చినా పార్టీని మొక్కవోని దీక్షతో నడిపించారు. అన్న అంటే అర్ధరాత్రి అయినా నేనున్నానంటూ లోకేష్ ముందుంటారు," అని కొనియాడారు. మౌలిక సదుపాయాల కల్పనకు చంద్రబాబు పెద్దపీట వేశారని, ఆయన ప్రతి అడుగు రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలపడానికేనని అన్నారు. హైదరాబాద్ సృష్టికర్త చంద్రబాబేనని, నేడు అమరావతిని అంతకంటే గొప్ప రాజధానిగా నిర్మిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ నష్టాన్ని ఏడాదిలోనే పూడ్చి అభివృద్ధి చేసి చూపించారని, రోడ్లు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు కేంద్ర సహకారంతో నిర్మిస్తున్నారని వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో భావనపాడు పోర్టుకు మళ్లీ శ్రీకారం చుట్టామని, పలాసలో విమానాశ్రయం రాబోతోందని తెలిపారు. విదేశీ విద్యా పథకం ద్వారా సామాన్యుల పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారని, ఇది చంద్రబాబు ఘనతేనని అన్నారు.

**ఏలూరి సాంబశివరావు, పర్చూరు ఎమ్మెల్యే**

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, రాజకీయ సభలో యోగాపై తీర్మానం చేయడం అరుదైన సంఘటన అని అన్నారు. "తెలుగుజాతి ఉన్నతంగా ఎదగాలి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని తపించే వ్యక్తి చంద్రబాబు. యోగా అంటే శరీరానికి, ఆత్మకు, మనసుకు ముడివేసే ప్రక్రియ," అని వివరించారు. జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రధాని మోదీ ప్రతిపాదిస్తే ప్రపంచ దేశాలు అంగీకరించాయని, ఈ ఏడాది విశాఖ వేదికగా యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నారని తెలిపారు. తెలుగుజాతి శక్తివంతంగా మారడానికి యోగా ఉపయోగపడుతుందని చంద్రబాబు నమ్ముతారని అన్నారు.

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.**

టీడీపీ నాయకులంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 30 ఏళ్ల నుంచి టీడీపీ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉన్నారు.కడప, మే 28: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. టీడీపీ నాయకులంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 30 ఏళ్ల నుంచి టీడీపీ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉన్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. ప్రతి రెండేళ్లకోసారి టీడీపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా మహానాడులో చంద్రబాబును మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీ నాయకులు ఎన్నుకున్నారు.మహానాడు రెండవ రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు.

## తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్రమంత్రి సీరియస్ వార్నింగ్!



### మొదటిపేజీ తరువాయి

ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఆఫీసులో కేవలం పార్టీ విధానాలకు అనుగుణంగానే మాట్లాడాలని, పార్టీ ప్రయోజనాలను దెబ్బతీసేలా ఎవరూ ప్రవర్తించకూడదని ఆయన సూచించారు.ముఖ్యంగా, నేతలు ఇష్టానుసారంగా ప్రెస్ మీట్లు నిర్వహించి, వ్యక్తిగత దూషణలకు దిగడంపై కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకమీదట పార్టీ నాయకులు ఎవరైనా ప్రెస్ మీట్ పెట్టాలంటే కచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. ఈ నిబంధన తనతో సహా పార్టీలోని ప్రతి ఒక్కరికీ వర్తిస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ నాయకులు హుందాగా ప్రవర్తించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.భారతీయ జనతా పార్టీ అంటే సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన బాధ్యత గల పార్టీ అని కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ప్రజలు పార్టీ కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారని, అలాంటి వారికి న్యాయం జరిగేలా నేతలు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా, అనవసర వివాదాలు సృష్టిస్తూ, వ్యక్తిగత దూషణలకు పాల్పడితే పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన మరోసారి హెచ్చరించారు. నేతలందరూ సమష్టిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిషన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## త్రికరణ శుద్ధితో కార్యాచరణ చేసిన వ్యక్తి ఎన్టీఆర్

### మొదటిపేజీ తరువాయి

మాట, కర్మ (పని) మూడు అంశాలు సమన్వయం చేసుకొంటూ పని చేయడం ఆయనలో తాను గమనించానని, అందుకే వేషం వేసినా, రాజకీయం ఆచరించినా, ప్రజాసేవ చేసినా ఎన్టీఆర్ సత్ఫలితాలను సాధించారని కొనియాడారు. నటుడిగా, రాజకీయ నేతగా, పరిపాలనాదక్షునిగా.. చరిత్ర పుటలు నుంచి చెరిపివేయలేని చరిత్ర ఆయనదని.. ఈరోజు ఆ మహామనిషి, కళా ఋషి జయంతి సందర్భంగా ఆయనకు పుష్పాంజలి అర్పిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

**మహానాడు అన్న పదం విన్నా, చదివినా..**

కాగా 'మహానాడు అన్న పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది తెలుగుదేశం పార్టీయేనని.. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడిపోయింది' అని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మహానాడు సందర్భంగా ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. 'కడపలో అంగరంగ వైభవంగా మహానాడు చారిత్రక రాజకీయ పండుగ ప్రారంభమైన శుభవేళ నా పక్షాన, జనసేన పక్షాన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులుగా సేవలు అందిస్తున్న పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులుకు శుభాభినందనలు. ఈ మూడు రోజుల వేడుకలో చర్చించనున్న ఆరు అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయి. కార్యకర్తే అధినేత, యువగళం, స్త్రీ శక్తి, సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాతకు అండ వంటి అంశాలపై చర్చించి తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని



నిర్ణయించడం అభినందనీయం. ఈ వేడుక విజయవంతంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అని పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ అనవసరంగా విమర్శలు చేస్తోంది

అంకితం చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. సముద్రంలోకి వృధాగా పోయే నీటిని సద్వినియోగం చేసుకుంటే తెలంగాణకు కూడా ప్రయోజనం చేకూరుతుందని, దీనిపై బీఆర్ఎస్ అనవసర విమర్శలు చేస్తోందని అన్నారు. గోదావరిపై తెలంగాణలో ప్రాజెక్టులు నిర్మిస్తే తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు.పోలవరం నుంచి కృష్ణా నదికి, అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు, ఆపై బనకచర్లకు నీటిని తరలించే బృహత్తర ప్రణాళికను వివరించారు. "పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రమే మారిపోతుంది. వంశధార నుంచి పెన్నా వరకు నదుల అనుసంధానం ద్వారా తెలుగు నేలకు జలహారతి ఇచ్చి, ఈ ప్రాంత రుణం తీర్చుకుంటాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.




# మిత్ర సమ్మేళనం

ఘోటకముఖుడు తన కథ చెబుతున్నాడు. ..అలా తన భార్య అయిన మిత్రవింద చేత ప్రబోధింపబడిన చక్రధర నాయకుడు.. భోజనం తరువాత నన్ను కచేరీ చావిడికి తీసుకువెళ్లాడు. అక్కడ విపులుని నగరం నుంచి చక్రధరుడు వెంటబెట్టుకుని తెచ్చిన వేశ్యాపుత్రికలు ఉన్నారు. మమ్మల్ని చూడటంతోనే లేచి నిలబడ్డారు. ఘోటకముఖుడు తన కథ చెబుతున్నాడు. ..అలా తన భార్య అయిన మిత్రవింద చేత ప్రబోధింపబడిన చక్రధర నాయకుడు.. భోజనం తరువాత నన్ను కచేరీ చావిడికి తీసుకువెళ్లాడు. అక్కడ విపులుని నగరం నుంచి చక్రధరుడు వెంటబెట్టుకుని తెచ్చిన వేశ్యాపుత్రికలు ఉన్నారు. మమ్మల్ని చూడటంతోనే లేచి నిలబడ్డారు. "అమ్మాయిలూ! మీరెవరో, ఎక్కడినుంచి వచ్చారో వివరంగా చెప్పండి. మీ స్వస్థానానికి మిమ్మల్ని చేర్చే పూచీ నాది" అన్నాడు చక్రధర నాయకుడు."మహారాజా! మాది పాటలీపుత్రం. మేము రతినూపుర అనే వేశ్యపుత్రికలం. నా పేరు చిత్రసేన, దీనిపేరు రతిమంజరి. నా భర్త దత్తుడనే విద్వాంసుడు. దీని భర్త గోణికాపుత్రుడు. మేము తల్లి సంపదలను, గుణాన్నీ వదిలేశాం. మగనాలులుగా మారిపోయాం. గోణికాపుత్రుని వెంట దత్తుణ్ని కలుసుకోవడానికి ధారానగరం వెళ్తుండగా.. ఒక మతంగ యోగిని మా వెంట పడింది. 'మేం వేశ్యాధర్మాలను విడిచిపెట్టాం' అని ఎంత చెప్పినా వినలేదు. చివరికి ధారానగరం నుంచి ఒక బండిలో మమ్మల్ని బలవంతంగా తీసుకుపోయి, విపులుడనే మహారాజు చెంతకు చేరింది. వెలయాలికి నీతి ఎక్కడిదని ఆ మహారాజు మమ్మల్ని ఈసడించాడు. అయినా మేము మా వ్రతాన్ని విడిచిపెట్టలేదు. ఇంతలో అతగాడు మిమ్మల్ని ఎందుకో పిలిపించాడు. మీవెంట పంపాడు. ఇదీ జరిగింది" అని చిత్రసేన చెప్పడం పూర్తి చేసింది. మాటతో నాకు మేను ఉప్పొంగింది.

## నేను చక్రధర నాయకుడితో..

"రాజా! ఈ గణికల భర్తలు నాకు ప్రాణస్నేహితులు. ప్రస్తుతానికి వారు ధారానగరంలో ఉన్నారు. వీళ్లను తమ భర్తలతో కలిపే బాధ్యత నాకు అప్పగించండి. నేను తీసుకువెళ్తాను" అని కోరాను. "అంతకంటే కావాల్సింది ఏముంది? మీకు కావాల్సినన్ని రోజులు ఇక్కడ విశ్రాంతి తీసుకుని బయల్దేరవచ్చు" అని సెలవిచ్చాడు చక్రధరుడు. నేను ఒకనాడు చక్రధరుని ఇల్లాలు మిత్రవిందతో.. ఆమెను పరమ పతివ్రత, దత్తభాగవతంలో గొప్ప వైరాగ్యభోధ చేసిన మహాతల్లి అయిన మదాలసతో పోల్చాను. మదాలస చరితాన్ని ఆమె మనసుకు ఆనందం కలిగేలా చెప్పాను. దాంతో పరోక్షంగా త్వరలో నీకు పుత్రసంతానం కలగాలి! అని కథాశ్రవణ ఫలరూపంగా ఆశీర్వదించినట్లయింది.వారు ఆ కథ విని ఆనందిస్తున్న సమయంలో.. ముసలావిడతో నా మనోభీష్టాన్ని తెలియచేశాను. దానికి చక్రధర నాయకుడు, మిత్రవింద సైతం ఆమోదించారు. సుముహూర్తం చూసి, వారి కుమార్తె అయిన



జాంబవతిని నాకిచ్చి పెళ్లి చేశారు. కొంతకాలం ఆమెతో సుఖించిన తరువాత, నాకు మిమ్మల్ని కలుసుకోవాలనే సంగతి జ్ఞాపకం వచ్చింది. చిత్రసేనను, రతిమంజరిని వెంటబెట్టుకుని ఇలా వచ్చేశాను. మీరున్న చోటు తేలికగానే తెలుసుకోగలిగాను. ఇదీ జరిగింది...అని ఘోటకముఖుడు తన కథను పూర్తి చేశాడు."మిత్రమా! నీకొక సంగతి చెప్పనా?" అని అడిగాడు గోణికాపుత్రుడు. "ఏమిటీ!?" అని ఘోటకముఖుడు ఆశ్చర్యంగా చూస్తుండగానే.. "ఇంతకాలం నుంచి ఏ మహాసాధ్విని రక్షించడానికి నువ్వు ప్రయత్నించావో ఆ లీలావతి.. ఇప్పుడిక్కడే ఉంది" అని పూర్తి చేశాడు. "మిత్రమా! ఇంకో ఆశ్చర్యం కలిగించే సంగతి చెప్పనా?" అన్నాడు సువర్ణనాభుడు. మధ్యలోనే గోణికాపుత్రుడు అందుకుని.. "నువ్వు ఇంతకాలం ఏ పెద్దమనిషికి సహకరించి, ఈ లీలావతిని ఆయనతో కలపాలని ప్రయత్నించావో.. ఆ పెద్దాయన మరెవరో కాదు.. సాక్షాత్తూ భోజ మహారాజు" అని చెప్పాడు. ఘోటకముఖుడికి మరింత ఆనందం కలిగింది.చారాయణుడు కొనసాగిస్తూ.. "నన్ను గాడిదగా చేసిన భైరవుడే భోజ మహారాజును, ఆయన భార్య లీలావతిని కూడా జంతువులుగా మార్చాడు. భోజులవారు వాడి బారినుంచి కాళిదాసు చాతుర్యంతో తప్పించుకున్నారు. మహారాణి లీలావతి కూడా ఇదిగో.. ఈ సువర్ణపదిక వల్ల తన పూర్వరూపానికి రాగలిగారు" అని చెప్పాడు.మిత్రుల మధ్య ఆ మాటలు జరుగుతుండగా, మేలిముసుగు మాటున లీలావతి వారి వద్దకు వచ్చింది. ఘోటకముఖునికి నమస్కరించింది.అతడు సంతోషించాడు. "ఇంతకూ మన దత్తకుడేమయ్యాడు?" అనిప్రశ్నించాడు. ఆ ప్రశ్నకు సువర్ణనాభుడు సమాధానమిచ్చాడు. "ఒక యక్షుని శాపం వల్ల మన దత్తకుడు స్త్రీగా మారాడు. ఏడాది తరువాత తన పూర్వరూపానికి వచ్చాడు. కానీ, శాపావశాన్ని చెబుతూ యక్షుడు పెట్టిన నియమాన్ని మరిచిపోయి, మళ్లీ స్త్రీరూపానికి మారిపోయాడు. నిజానికి వాడెక్కడున్నాడో తెలియదు. కానీ, యువరాజు చిత్రసేనుల వారి ప్రియురాలిగా ఉన్నది వాడేనని కొందరు చెవులు కొరుక్కుంటున్నారు!". "ఏమిటీ గందరగోళమంతా.. వాడే అని మనకు తెలిసి ఉంటే మనమే వెళ్లి, గతాన్ని గుర్తుచేద్దాం. ఆ యక్షుడు ఎక్కడున్నాడో తెలుసుకుని, మన్నించమని కోరుదాం" అన్నాడు ఘోటకముఖుడు సాలోచనగా. "ఆ అవకాశమే లేదు. భైరవుడు ఆ యక్షుణ్ని కూడా ఏదో జంతువుగా మార్చాడు. ముందు వాడి భరతం పడితే తప్ప, మనం దత్తకుణ్ని రక్షించుకోలేం" అని చెప్పాడు సువర్ణనాభుడు."మరో రెండురోజుల్లో ఆ భైరవుడి జంతుప్రదర్శన జరగబోతున్నది. అప్పుడు నా సిద్ధులతో వాణ్ని భయపెడతాను. లొంగివచ్చేలా చేస్తాను. వాడు జంతువులుగా మార్చిన వారందరినీ విడిపిస్తాను" అని కుచుమారుడు ప్రతిజ్ఞ చేశాడు. ప్రదర్శన రోజు రానేవచ్చింది. పురమందిరంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. దాదాపు వెయ్యిమంది ప్రేక్షకులు వచ్చారు. స్త్రీలకు, పురుషులకు ప్రత్యేకంగా ఆసనాలు సమకూర్చారు. లీలావతి, రుక్మిణి మొదలుగా గల స్త్రీలందరూ ఒకపక్క కూర్చున్నారు. చారుమతి వేషంలో ఉన్న దత్తకుడు కూడా.. ప్రదర్శన చూసివద్దామని యువరాజు చిత్రసేనుణ్ని తెగ బతిమాలాడు. దాంతో చిత్రసేనుడు ఒక ఆలోచన చేశాడు. చారుమతికి పురుష వేషం వేయించాడు. వారిద్దరూ ఎవరికంటా పడకుండా ఒకమూలగా కూర్చున్నారు. కుచుమారుడు మొదలైన ఆరుగురు మిత్రులూ ఒక దగ్గర కూర్చున్నారు. కాళిదాసుతోసహా భోజరాజు సమయానికి విచ్చేశాడు. ఘోటకముఖుడు ఆయనను సందర్శించాడు. భోజరాజు తనకు ఎంతో సాయం చేసిన ఘోటకముఖుణ్ని ఆలింగనం చేసుకుని, సన్మానించాడు. "ఆహా! నా లీలావతి కూడా లభిస్తే నా జీవితంలో ఇదే సుదినం అవుతుంది" అన్నాడు ఆనందబాష్పాలు రాల్చుతూ. "మహారాణిగారు కూడా ఇక్కడే ఉన్నారు ప్రభూ!" అని ఘోటకముఖుడు విన్నవించాడు. "ఈ ప్రదర్శన పూర్తయిన తరువాత ఆమెను కలుసుకోవచ్చు" అని చెప్పాడు. భైరవుడి జంతు ప్రదర్శన మొదలైంది.క్రూర జంతువులు, అడవి జంతువులు, పెంపుడు జంతువులు అనేకం బోనులలో వేదిక మీదికి తీసుకువస్తున్నారు. ఒక్కొక్క జంతువు చేత ఒక్కొక్క విన్యాసం చేయించసాగాడు భైరవుడు.కొద్దిసేపటి తరువాత కుచుమారుడు పైకిలేచాడు. వేదికను సమీపించాడు. తన మెడలోని అస్థిమాలను చేత పట్టుకుని, మృగాలనే చూస్తూ హుంకారహేల చేశాడు. అంతే.. వెనువెంటనే మృగాలన్నీ వచ్చి కుచుమారుని పాదాలవద్ద వినయం చూపుతూ నిలిచిపోయాయి. భైరవుడు తన చేతనున్న బెత్తాన్ని చూపిస్తూ వెనక్కు రమ్మని ఒక ఎలుగుబంటిని పిలిచినా, వెనక్కి పోలేదు. బెత్తంతో కొట్టబోయేసరికి బొబ్బపెడుతూ భైరవుణ్ని రక్కింది. మరో పులిని బెదిరించేసరికి, కరవబోయింది. భైరవుడు ఎంతగా ప్రయత్నించినా ఏ మృగమూ వెనుతిరిగి రాలేదు. అప్పుడు వాడు చెయ్యెత్తి కుచుమారుడి వైపు చూపిస్తూ.."వీడెవడో ప్రయోగం చేశాడు మహారాజా! ఇలా అయితే నా ప్రదర్శన జరిగేట్లు లేదు. వీణ్ని ప్రయోగం ఉపసంహరించమని ఆజ్ఞాపించండి" అని భోజరాజును ప్రార్థించాడు. వెనువెంటనే చారాయణుడు పైకి లేచాడు. "ఓరీ! నన్నెప్పుడైనా చూశావా? నా ముఖం చూసి చెప్పు" అని గద్దించాడు. భైరవుడు గుటకలు మింగాడు. "గురువును చంపిన మహాపాతకుడా! నీ పాపం నేటికి పండింది" అన్నాడు చారాయణుడు. "ఆడవారిని చెరపట్టిన నీకు ఏ శిక్ష విధించినా తక్కువే!" అని ఘోటకముఖుడు గద్దించాడు. ఇంతలో వేదికమీద నుంచి భైరవుడు పారిపోతుండగా కోతులు ఆటంక పరిచాయి. కుక్కలు తరిమాయి. గుర్రాలు తన్నాయి. వాడు వేదికపైనే అటూఇటూ పరుగెడుతుండగా.. ప్రేక్షకులు గొల్లున నవ్వసాగారు.కుచుమారుడు మరోసారి హుంకారం చేశాడు. ఒక ఎలుగుబంటి వెళ్లి, భైరవుణ్ని చాచి లెంపకాయ కొట్టింది. వాణ్ని లాక్కువచ్చి, కుచుమారుని పాదాలమీద పడేసింది. కుచుమారుడు అప్పుడు భైరవుడి తలను పాదాలతో తన్నుతూ.. "గురుద్రోహీ! పరమ తపోనిధి అయిన ఆ సిద్ధుని పరిమార్చి ఏం గొప్ప సంపదలు మూట కట్టుకున్నావు? యముడు నీ నిమిత్తమై కొత్త నరకాన్ని కట్టిస్తున్నాడు. పదపద. నీవింక ఈ భూమిలో ఉండదగినవాడవు కావు" అని పలికాడు.భైరవుని కాళ్లకు, చేతులకు సంకెళ్లు తగిలించారు.

ఆరుగురు మిత్రులూ కలిసి, జంతువులన్నిటినీ పరీక్షించ సాగారు. వాటి మెడల్లోని తాయెత్తులను లాగివేయసాగారు. ప్రతిఒక్క జంతువు నుంచీ ఒక్కొక్కరు చొప్పున మనుషులే వస్తున్నారు. వారిలో యక్షుడు కూడా ఉన్నాడు.సువర్ణనాభుడు తన తోడల్లుడైన యక్షుని వద్దకు వెళ్లి.. "మహాభాగా! రండి. మేమంతా మీకోసమే చూస్తున్నాం!" అంటూ తనతో తీసుకువెళ్లాడు. భోజమహారాజుకు ఆ యక్షుణ్ని చూపించాడు. "మహాత్మా! నువ్వు మానవాతీతుడివి. అయినా మాతోపాటు కలిసిమెలిసి తిరుగుతూ మహోపకారాలు చేశావు. నీ దయ లేకపోతే ఆ భైరవుని వల్ల చారాయణుడు ఈపాటికి పిండివంటగా మారి ఉండేవాడు. నా భార్యను రక్షించడం కోసం కూడా మీరెంతో శ్రమ తీసుకున్నారని తెలిసింది. మీకెలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియడం లేదు" అని యథోచితంగా స్తోత్రం చేసి, నమస్కరించాడు.తన చరిత్రను కావ్యరూపంగా రచించిన కాళిదాసుకు, యక్షుడు పాదాభివందనం చేశాడు.చిత్రసేనుడి పక్కన కూర్చున్న దత్తుణ్ని మొదటిగా గోణికాపుత్రుడు గుర్తించాడు. "అడుగో దత్తుడు.." అని కేకపెట్టాడు.అందరూ వచ్చిచూశారు. పెదవి విరిచారు. "ఇతను దత్తుణ్ని పోలి ఉన్నాడు కానీ, దత్తుడు కాదు. మనల్ని గుర్తుపట్టనే లేదు!" అన్నారు. ఆ సందడిలో రుక్మిణి వచ్చింది. "నాకు గర్భాన్ని కలిగించిన వ్యక్తి.. అచ్చంగా ఈ పోలికలోనే ఉన్నాడు. కానీ, ఇతను మాత్రం అతను కాదు" అన్నది.అయితేమరి చిత్రసేనుడితో ఉన్నది ఎవరు? అని సమస్య వచ్చింది.అప్పుడు.. "అల్లుడే కోడలైంది కదా!" అని భోజరాజు సంస్కృత ఛందస్సులో ఒక సమస్యను కాళిదాసు ముందు పెట్టాడు.దానికి కాళిదాసు శ్లోకంలోనే చెప్పిన సమాధానానికి సారాంశం ఇది..

మన్మథుని పోలి ఉన్న దత్తకుడు భోజరాజ పుత్రికకు గర్భం కలగచేసి.. యక్షుని శాపం వల్ల అమ్మాయిగా మారాడు. చిత్రసేనుడికి భార్యగా ఉన్నాడు. అందువల్ల ఓ రాజా! నీకు అల్లుడే కోడలయ్యాడు.కాళిదాసు చేసిన ఆ పూరణ వింటూనే సభాసదులందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.సువర్ణనాభుడు మొదలైన ఆరుగురు మిత్రులూ యక్షుణ్ని ఆశ్రయించారు. "ఇతను మా మిత్రుడు. దయచేసి కాపాడండి" అని కోరారు.అప్పుడు యక్షుడిలా పలికాడు. "ఓ కాంతా! అజ్ఞానం కొద్దీ పూర్వం నా రహస్యాన్ని వెల్లడి చేసినందువల్ల నువ్విలా ఉన్నావు. ఇప్పుడు కాళిదాసుగారి అనుగ్రహంతో పురుషునిగా.. దత్తకుడిగా మళ్లీ మారు!".ఈ మాటలు పలకగానే దత్తకుడికి పూర్వరూపం వచ్చింది.భైరవుడికి ఉరిశిక్ష పడింది.చివరికి ఏడుగురు మిత్రులలో..ఇద్దరు రాజులయ్యారు.వారే గోనర్దీయుడు, కుచుమారుడు.మరో ఇద్దరు రాజులకు అల్లుళ్లయ్యారు.వాళ్లే ఘోటకముఖుడు, దత్తకుడు.భోజరాజుకు అల్లుడిగా మారడంతో దత్తకుడు అందరికంటే ఎక్కువ పరపతి కలిగినవాడయ్యాడు.అతనికి వేశ్యాపుత్రిక అయిన చిత్రసేన రెండో భార్య అయింది. అలాగే ఘోటకముఖుడు వరాహపురాన్ని ఏలే చక్రధర నాయకుడికి అల్లుడైన సంగతి విదితమే.ఐదోవాడైన గోణికాపుత్రుడు ఎప్పుడూ భోజరాజ కుమారుడైన చిత్రసేనుడి చెలిమిని విడిచిపెట్టలేదు. ఆరోవాడైన సువర్ణనాభుడు యక్షకన్యను పెళ్లాడాడు.ఏడోవాడైన చారాయణుడు వేదపండితుని కుమార్తెను పెళ్లాడి సుఖించాడు.ఈ ఏడుగురు మిత్రులూ తదనంతర కాలంలో కామశాస్త్ర ప్రవక్తలలో అగ్రగణ్యులుగా కీర్తి గడించారు.

# ఇన్సులిన్ సూది..



గుండెకు చేటుడయాబెటిస్ రోగులు లేని వీధి లేదు. దేశంలో రోజు రోజుకూ చక్కెర వ్యాధిగ్రస్తులు పెరిగిపోతున్నారు. దీని నివారణ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి ఇన్సులిన్‌తో జీవితకాలం నెట్టుకురావాల్సిన దుస్థితే. ఇప్పటికి ఇన్సులిన్‌కి ప్రత్యామ్నాయం లేదు. డయాబెటిస్‌తోపాటు ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారికి మరో చేదువార్త చెప్పారు ఫిన్లాండ్‌లోని కువోపి యూనివర్సిటీ హాస్పిటల్ వైద్యులు. ఇన్సులిన్ ప్రభావం వల్ల గుండె కవాటాల పనితీరు తగ్గుతుందని వాళ్లు నిర్వహించిన ఓ అధ్యయనంలో గుర్తించారు.ఇన్సులిన్ ఉపయోగిస్తున్న 45 ఏళ్లు పైబడిన రోగుల గుండె పనితీరుపై వాళ్లు అధ్యయనం చేశారు. ఇన్సులిన్ ప్రభావం వల్ల ధమని కుంచించుకుపోతున్నట్లుగా గమనించారు. ఇలా జరగడం వల్ల ధమని పూర్తిగా తెరుచుకోదు. అప్పుడు గుండె నుంచి శరీరానికి జరిగే రక్త సరఫరాకు ఆటకం కలుగుతుంది. దీంతో గుండె విఫలమవడం (హార్ట్ ఫెయిల్యూర్) జరగుతుందని, చివరికి ప్రాణహానీ ఉంటుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్య మొదలైనప్పుడు గుండె కొట్టుకోవడం (పంపింగ్) కొంచెం కష్టంగా ఉంటుంది. (అధిక) రక్తపోటు, వికలం చెందిన ధమనులు ఉన్నవాళ్లు డయాబెటిస్ వల్ల ఇన్సులిన్ తీసుకుంటూ ఉంటే ధమని మూసుకుపోయే ప్రమాదం మరింత తీవ్రంగా ఉంటుందని కూడా ఈ పరిశోధకులు చెబుతున్నారు

# స్మార్ట్ వర్కర్‌గా మారిపోండి!



ఇప్పుడంతా స్మార్ట్ యుగం. హార్డ్‌వర్కర్ అన్న పేరుకన్నా స్మార్ట్ వర్కర్ అన్న పదానికే ఇప్పుడు క్రేజ్ ఉంది. తక్కువ శ్రమతో ఎక్కువ ఉత్పత్తిని ఇవ్వడం అన్నది ఇటు పనిచేసేవారికీ హాయిగొలిపే అంశమే. మీరూ స్మార్ట్ వర్కర్‌గా మారిపోవాలనుకుంటే ఇదిగోండి కొన్ని టిప్స్.

పనుల జాబితా: రోజును ప్రారంభించబోయే ముందే ఆ రోజు ఏం చేయాలి అన్నదాని మీద అవగాహన ఉండాలి. స్టాండప్ కాల్స్, రివ్యూ, క్లయింట్ మీటింగ్, ఇంటర్నల్ డిస్కషన్స్ ఇలాంటివన్నీ ఎప్పుడెప్పుడు ఉంటాయి అన్నది ఒకసారి అవలోకించుకుంటే, ఆ సమయానికి మిమ్మల్ని మీరు చక్కగా ప్రెజెంట్ చేసుకోగలుగుతారు. ఏ గ్యాప్ దగ్గర విశ్రాంతి తీసుకోవచ్చు. ఏ సమయంలో పనిచేసుకోవచ్చు అన్నదీతెలుస్తుంది

**.ప్రాధాన్యతా క్రమంలో.**.: పనిచేసేప్పుడు కూడా ఏ పని ఎక్కువ ప్రయారిటీ అన్నది చూసుకోవాలి. అంటే 20 శాతం టాస్క్‌లు 80 శాతం పనిని పూర్తిచేస్తాయి. ముందుగా ప్రాధాన్యం ఉన్న అలాంటి వాటిని గుర్తించి, పూర్తి చేసుకుంటే మిగతావి చేయడం సులభం అవుతుంది.

**నో చెప్పండి**: చెప్పిన ప్రతి పనికీ తలూపడం కాకుండా, ముందుగా మీ దగ్గర ఉన్న పనులకు పట్టే సమయాన్నీ వాటి ప్రాధాన్యాన్ని అంచనా వేసుకోండి. అవీ ఇవీ చేయడం కష్టం అనిపిస్తే తప్పకుండా నో చెప్పండి. లేకపోతే లేనిపోని గందరగోళానికి గురై సకాలంలో ఏ పనీ పూర్తిచేయలేరు.ఇంటర్‌వెల్ ఉండాలి: సుదీర్ఘ సమయం పనిచేస్తూ ఉండటం అంటే హార్డ్ వర్క్ చేయడమే. కానీ, క్రమం తప్పకుండా బ్రేక్‌లు తీసుకుంటూ పనులు పూర్తి చేస్తే అది ఒత్తిడిగా అనిపించదు. అధ్యయనాలు చెబుతున్న విషయం ఏమిటంటే ఇలాంటప్పుడు పనులు త్వరగా పూర్తవుతాయట కూడా.

**సత్వర స్పందన**: ఏదైనా ఇష్యూ మీ దగ్గరకి వచ్చినప్పుడు, ఒక మెయిల్‌కు రెస్పాండ్ అవ్వాల్సి వచ్చినప్పుడు వెనువెంటనే దానికి రిట్కప్లై ఇవ్వండి. అవసరమైన వారి దృష్టికి ఆ సమస్యను తీసుకెళ్లండి. దీని తర్వాతే ఆ టాస్క్‌కు సంబంధించిన పని మొదలుపెట్టండి. వెంటనే స్పందిచడం అన్నది స్మార్ట్ వర్కర్ లక్షణాల్లో ప్రధానమైనది.

## వెనుక నుంచి గ్యాస్ ఎక్కువగా వస్తుందా

# అయితే ఈ చిట్కాలను పాటించండి

వెనుక నుంచి గ్యాస్ రిలీజ్ చేయడం అన్నది సహజంగానే అందరికీ జరుగుతూ ఉంటుంది. అయితే కొన్ని సార్లు పలు కారణాల వల్ల గ్యాస్ ట్రబుల్ సమస్య చాలా ఇబ్బందులకు గురి చేస్తుంది. అపాన వాయువు మరీ అతిగా రిలీజ్ అవుతుంది. దీంతో నలుగురిలో ఉన్నప్పుడు తీవ్ర ఇబ్బందులు పడతారు. అయితే గ్యాస్ సమస్య ఇలా తీవ్రంగా వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. వేళ తప్పించి భోజనం చేయడం, అతిగా ఆహారం తినడం, అజీర్తి, కడుపు ఉబ్బరం, శీతల పానీయాలను లేదా చల్లని పానీయాలను అధికంగా తాగడం, టీ, కాఫీలను అధికంగా తాగడం, పప్పు దినుసులను, నట్స్, డ్రై ఫ్రూట్స్‌ను అతిగా తీసుకోవడం, ఆందోళన, ఒత్తిడి.. వంటి కారణాల వల్ల గ్యాస్ సమస్య వస్తుంటుంది. అయితే ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే సహజసిద్ధమైన పదార్థాలతోనే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### అల్లం..

సాధారణంగా అందరి ఇళ్లలోనూ అల్లం ఉంటుంది. అల్లాన్ని తీసుకోవడం వల్ల గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం అద్భుతంగా పనిచేస్తుంది. భోజనం చేసే ముందు ఒక టీస్పూన్ అల్లం రసం సేవిస్తుండాలి. లేదా అల్లాన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. దీంతో గ్యాస్ ఉత్పత్తి తగ్గుతుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. తిన్న ఆహారం కూడా సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి, మలబద్దకం, కడుపు ఉబ్బరం, కడుపులో మంట వంటి సమస్యలు ఉండవు. గ్యాస్ ట్రబుల్ సమస్యతో బాధపడుతున్నవారికి పెప్పర్‌మింట్ టీ కూడా అద్భుతమైన ఆప్షన్ అని చెప్పవచ్చు. పెప్పర్‌మింట్ టీని పుదీనా ఆకులతో తయారు చేస్తారు. అందువల్ల ఈ హెర్బల్ టీని తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పుదీనాలో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల పెప్పర్‌మింట్ టీని తాగితే జీర్ణవ్యవస్థలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అలాగే జీర్ణవ్యవస్థలో ట్రాప్ అయి ఉన్న గ్యాస్ కూడా బయటకు వస్తుంది.



గ్యాస్ ట్రబుల్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.


### సోంపు గింజలు..

కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యను తగ్గించడంలో సోంపు గింజలు కూడా అద్భుతంగానే పనిచేస్తాయి. సోంపు గింజలను నేరుగా తినవచ్చు లేదా వీటిని నీటిలో మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇక రాత్రిపూట సోంపు గింజలను నీటిలో వేసి నానబెట్టి మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా ఏ చిట్కా పాటించినా కూడా సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. సోంపు గింజలను భోజనం చేసిన అనంతరం నమిలితే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్ ఉత్పత్తి అవదు. జీర్ణవ్యవస్థలో ఉండే అసౌకర్యం కూడా పోతుంది.

### యాపిల్ సైడర్ వెనిగర్..


యాపిల్ సైడర్ వెనిగర్‌ను తీసుకోవడం వల్ల మనకు ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా దీని వల్ల జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. ఒక గ్లాస్ నీటిలో పావు టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి భోజనం చేసే ముందు సేవించాలి. ఇలా తీసుకుంటుంటే గ్యాస్ ట్రబుల్ తగ్గిపోతుంది. ఇలా పలు రకాల చిట్కాలను పాటించడం వల్ల గ్యాస్ ట్రబుల్ సమస్య నుంచి సులభంగా విముక్తి పొందవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు సైతం మెరుగు పడుతుంది.

# మీ కంట్రోల్‌లోనే ఉన్నారా?



ఈ స్మార్ట్ యుగంలో మీరు మీ కంట్రోల్‌లో ఉన్నారని భావిస్తున్నారా! మీరు భ్రమల్లో పరిభ్రమిస్తున్నట్టే!! డిజిటల్ దునియాలో ట్రెండింగ్ ఐటమ్ ఏంటో తెలుసా? మీరే!! కృత్రిమ మేధ వికృత క్రీడలో మీరో సేల్డ్ ప్రొడక్ట్! ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఉంది. మిమ్మల్ని అమ్మేసిన విషయం మీక్కూడా తెలియదు! ఇటీవల విడుదలైన '%జు=వా%' సినిమా ఈ విషయాన్ని క్లియర్‌గా చూపించింది. క్షణాల్లో మన పనులు చక్కబెడుతున్న ఏఐ మిమ్మల్ని రింగ్ మాస్టార్‌లా ఆడిస్తుందన్నది నిజం. కావాలంటే చెక్ చేసుకోండి.. గూగుల్ మీ ఆసక్తులకు తగ్గ వస్తువులకు సంబంధించిన నోటిఫికేషన్లు పంపిస్తుంది కదా! ఎప్పుడో ఏడాది కిందట దిగిన ఫొటోలు.. మళ్లీ రీక్యాప్ చేస్తుంది కదా! ఈ ఉదాహరణలు చాలు అరచేతిలో ఒదిగిపోయిన ఫోన్‌లో మీ జీవితమంతా ఇమిడిపోయిందని చెప్పడానికి. 'గోడలకు చెవులుంటాయ్' పాత సామెత! కానీ, ఇప్పుడు జేబులో ఉన్న ఫోనో.. ఒడిలో ఉన్న ల్యాపీనో వింటుందేమోనని సందేహించాల్సిందే! మైక్రోఫోన్, బిల్ట్‌ఇన్ కెమెరా.. ఈ రెండూ దేంట్లో ఉన్నా పరేషానే! ఇవి వాటంతట అవి మీ జీవితంలోకి ప్రవేశించవు. అవగాహనా రాహిత్యంతో మీరిచ్చే పర్మిషన్లు వాటిని యాక్టివేట్ చేస్తాయి. మనం పడుకున్నప్పుడు కూడా అవి మనల్ని గమనిస్తూ ఉంటాయి. మన మాటలు వింటుంటాయి. మన ఇన్‌బాక్స్‌లో మేసేజ్‌లను చదివేస్తాయి. మన టైమ్ బాగోకపోతే.. 'కంట్రోల్' సినిమాలో లాగా మనకు తెలియకుండానే మెసేజ్‌లకు రిట్కప్లైలు కూడా ఇచ్చేస్తుంటాయి. మన కమాండ్‌తో పనిచేసే గ్యాడ్జెట్ కేవలం యంత్రం అనుకుంటే పొరపాటే! ఏదైనా యాప్ ఇన్‌స్టాల్ చేసినప్పుడు ఏం ఆలోచించకుండా పర్మిషన్స్ ఇచ్చేస్తుంటాం. విశేష అనుమతులు పొందిన ఏఐని ఆసరాగా చేసుకొని హ్యాకర్లు రకరకాల విన్యాసాలకు పాల్పడుతుంటారు. మీ ముఖాన్ని ఫేక్ చేయొచ్చు, మీ మాటల్ని వింటూ కరెక్ట్‌గా మిమిక్రీ చేయొచ్చు! ఈ రెండూ ఫేక్ చేయగలితే మీ పరిస్థితి 'కంట్రోల్' సినిమాలో కథానాయికలా మారిపోతుంది. దీనికి విరుగుడు డిజిటల్ డిటాక్షన్ మాత్రమే! స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని ఎంత తగ్గించుకుంటే మీరు అంత సేఫ్‌గా ఉన్నట్టు. యాప్‌లు ఇన్‌స్టాల్ చేసేటప్పుడు, వెబ్ సర్వీస్‌లు వినియోగించే ముందు టర్మ్స్ అండ్ కండిషన్స్ ఓపికగా చదవాలి! ఆ ఏం చదువుతాంలే అని ఓకే.. ఓకే.. అనుకుంటూ వెళ్లిపోతే, అసలుకే ఎసరొస్తుంది. సదరు యాప్‌లు, వెబ్ సర్వీస్‌లు బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతూ మిమ్మల్ని వాటి కంట్రోల్‌లోకి తీసుకుంటాయి. అలా జరగొద్దంటే.. ఒక యాప్ ఇన్‌స్టాల్ చేసే క్రమంలో 'ఓకే' అనేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కాదని సామాజిక మాధ్యమాల్లో దుమ్మురేపాలన్న ఆలోచన ధోరణిని తగ్గించుకోవాలి. ఏఐ విప్లవాత్మకంగా విస్తరిస్తున్న తరుణంలో ఫోన్‌ను ఎడాపెడా వాడేసే సంస్కృతిని తగ్గించుకోవాలి. డిజిటల్ అక్షరాస్యత తప్పనిసరి. సమస్య ఏదైనా కుటుంబసభ్యులతో పంచుకోవాలి. లేదంటే.. 'కంట్రోల్' సినిమాలోని కథానాయికలా వర్చువల్ వరల్డ్‌కు సరెండర్ అవ్వాల్సి వస్తుందని గుర్తుంచుకోండి.

# వైరస్‌లు క్యాన్సర్ కారకాలు



శరీరంలో ఏదైనా భాగంలో కణాల పెరుగుదల అదుపులేకుండా పెరిగి ఇతర భాగాలకు వ్యాపించడాన్ని క్యాన్సర్‌గా పేర్కొంటారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది ప్రజల అనారోగ్యానికి, మరణాలకు క్యాన్సర్ ప్రధాన కారణంగా ఉంటున్నది. ఇప్పుడు ఇతర కారకాలతోపాటు వైరస్‌లు కూడా కొన్ని రకాల క్యాన్సర్లను కలగజేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నట్టు ఆరోగ్య రంగ నిపుణులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వైరస్‌లు క్యాన్సర్‌ను ఎలా కలగజేస్తాయి, వాటిని నిరోధించడానికి ఎలాంటి వ్యూహాలను అనుసరించాలో అవగాహన ఉండాలి. ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే అతి సూక్ష్మ అంటురోగాల కారకాలే వైరస్‌లు. ఇవి బయటి వాతావరణంలో నిర్జీవులుగా ఉంటాయి. ఒకసారి జీవిలో ప్రవేశించాయంటే ఆ జీవి కణాల్లో అభివృద్ధి చెందుతూ జీవ లక్షణాలను ప్రదర్శిస్తాయి. అయితే, కొన్ని రకాల వైరస్‌లు అవి ఆశ్రయించిన (హోస్ట్) జీవి కణాల పనితీరులో కలిసిపోయేలా మార్పుచెందుతాయి. దీనివల్ల కణాల సాధారణ విధుల్లో అవాంతరాలు ఏర్పడతాయి. ఇలాంటి వాటిలో 'ఆంకోజెనిక్' లేదా 'ట్యూమర్ వైరస్‌లు'గా పిలిచే అనేక వైరస్‌లు మనుషుల శరీరంలో క్యాన్సర్ అభివృద్ధికి కారణంగా ఉంటాయి. వీటిలో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ), హెపటైటిస్ బి, హెపటైటిస్ సి వైరస్‌లు (హెచ్‌బీవీ, హెచ్‌సీవీ), లాలాజలం, ఇతర శరీర ఫ్లూయిడ్ల ద్వారా వ్యాపించే 'ఎప్‌స్టీన్ బార్ వైరస్' (ఈబీవీ), హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్ (హెచ్ఐవీ) లాంటివి ప్రసిద్ధి చెందిన క్యాన్సర్ కారక (ఆంకోజెనిక్) వైరస్‌లుగా ఉన్నాయి. ఈ వైరస్‌లు క్యాన్సర్‌కు దారితీసే మార్గాలు వేర్వేరుగా ఉంటాయి. కాకపోతే అవి వ్యాపించే విధానం మాత్రం దాదాపుగా ఒకేలా ఉంటుంది. ఉదాహరణకు, హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) ఆంకోప్రొటీన్లను ఉత్పత్తి చేస్తుంది. ఇది కణం పనితీరు సాఫీగా సాగిపోయే ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. నియంత్రణ లేకుండా కణాలు పెరిగిపోయే క్రమాన్ని ప్రోత్సహిస్తుంది. చివరికి ప్రాణాంతకమైన క్యాన్సర్ అభివృద్ధి చెందడానికి దారితీస్తుంది. అదేవిధంగా, హెపటైటిస్ బి, సి వైరస్‌లు కూడా దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్లు, ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమవుతాయి. హెపటో సెల్యులర్ కార్సినోమా అనే క్యాన్సర్ అభివృద్ధి చెందే ముప్పును పెంచుతాయి. రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వ్యక్తులలో, హెచ్ఐవీ సోకిన వారిలో వైరస్ సంబంధిత క్యాన్సర్లు అభివృద్ధి చెందే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**రోగాల భారం...**

ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో క్యాన్సర్ ముప్పు వైరల్ ఇన్ఫెక్షన్లతో ముడిపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అంచనాల ప్రకారం సంవత్సరానికి ఇరవై లక్షలకుపైగా క్యాన్సర్ కేసులు క్యాన్సర్ కారక వైరస్‌లతో (ఆంకోజెనిక్ వైరస్‌లు) సంబంధం కలిగి ఉన్నాయి. దాదాపు 90 శాతం గర్భాశయ క్యాన్సర్లకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ), కాలేయ క్యాన్సర్లలో ఎక్కువ భాగం హెపటైటిస్ బి (హెచ్‌బీవీ), హెపటైటిస్ సి (హెచ్‌సీవీ)లు కారణం అవుతున్నాయి. అయితే, వైరస్ ఇన్ఫెక్షన్లు, వాటి కారణంగా క్యాన్సర్లు రాకుండా నివారించడంలో ప్రభుత్వాలు చేపట్టే ప్రజా ఆరోగ్య కార్యక్రమాలే కీలకపాత్ర పోషిస్తాయి.

**నివారణకు బహుళ నమూనా...**

వైరస్‌ల వల్ల అభివృద్ధి చెందే క్యాన్సర్లను నిరోధించడానికి ఆయా రకాల వైరస్‌ల వ్యాప్తిని తగ్గించడం, టీకాలు వేయడం, ముందుగానే స్క్రీనింగ్ పరీక్షలు చేయడం, ఇన్ఫెక్షన్లకు తగిన చికిత్స అందించడం వంటి బహుళ నమూనా (మల్టీ మోడల్) విధానాన్ని అనుసరించాల్సి ఉంటుంది.

**టీకాలు (వ్యాక్సినేషన్)...**

క్యాన్సర్ నివారణలో టీకాలు ప్రభావవంతంగా పనిచేస్తాయని రుజువైంది. మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ క్యాన్సర్‌పై పోరాటానికి హెచ్‌పీవీ టీకా సమర్థంగా పనిచేస్తుంది. అదేవిధంగా, హెపటైటిస్ బి వైరస్‌తో వ్యాపించే కాలేయ క్యాన్సర్ ప్రాబల్యాన్ని తగ్గించడంలో హెపటైటిస్ బి టీకాలు ప్రభావవంతమైన పరిష్కారంగా చెప్పొచ్చు. ప్రజారోగ్య ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా చిన్న వయసులోనే అవసరమైన టీకాలు వేయించుకోవడం, అధిక టీకా రేట్లు నమోదు కావడానికి ప్రభుత్వాలు కృషిచేయాలి.

**స్క్రీనింగ్, ముందస్తు గుర్తింపు...**

గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్‌లు పాప్ స్మియర్ టెస్ట్, హెచ్‌పీవీ పరీక్షలు చేయించుకోవడం వంటివి వైరస్‌లతో వచ్చే క్యాన్సర్లను ముందుగా గుర్తించేందుకు ఉపకరిస్తాయి. ముఖ్యంగా ముప్పు ఎక్కువగా ఉన్న వారి విషయంలో క్యాన్సర్ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయి. చికిత్సను సులభతరం చేస్తాయి.

**యాంటీవైరల్ థెరపీ...**

హెపటైటిస్ బి వైరస్, హెపటైటిస్ సి వైరస్ వంటి దీర్ఘకాలిక వైరల్ ఇన్ఫెక్షన్లకు యాంటీవైరల్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వీటితో వైరస్ స్థాయులను సమర్థంగా తగ్గించుకోవచ్చు. ఆ విధంగా క్యాన్సర్ అభివృద్ధి చెందే ముప్పును కూడా తగ్గించవచ్చు. హెపటైటిస్ సి చికిత్సలో ప్రత్యక్షంగా పనిచేసే డైరెక్ట్ యాక్టింగ్ యాంటీవైరల్ ఏజెంట్ల పురోగతి పూర్తి వైరస్ నిర్మూలనకు, క్యాన్సర్ తగ్గడానికి అవకాశం ఇస్తుంది.

**ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు...**


వైరస్‌లు, కాన్సర్ల మధ్య ఉన్న సంబంధాన్ని ప్రజలకు తెలియజేయడంలో అవగాహన కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయి. అంటువ్యాధులు ఎలా వ్యాప్తి చెందుతాయి, టీకాల ప్రాముఖ్యం, వ్యాధుల బారినపడటాన్ని తగ్గించడానికి సురక్షిత చర్యలు తీసుకోవడం వంటివి ఈ వ్యాధుల ప్రభావాన్ని బాగా తగ్గిస్తాయి. వ్యాధి నిరోధకత పెంపు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఇన్ఫెక్షన్లు సులభంగా సోకుతాయి. కాబట్టి ఇమ్యూనిటీ బలహీనంగా ఉన్నవాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ముఖ్యంగా హెచ్ఐవీ, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి బలహీనమైన రోగ నిరోధక వ్యవస్థ ఉన్న సమూహాలు ఎదుర్కొనే ముప్పును తగ్గించడానికి తగిన టీకా కార్యక్రమాలు, స్క్రీనింగ్ చర్యలు దోహదపడతాయి. వైరస్‌లు సాధారణ జలుబు మొదలుకుని క్యాన్సర్ల వ్యాప్తి వరకు ఎన్నో ఆరోగ్య సమస్యలకు కారకాలుగా ఉంటాయి. ఈ సవాలును సమర్థంగా ఎదుర్కోవడానికి వివిధ రంగాల నుంచి సమష్టి కృషి అవసరమవుతుంది. వైరస్ ప్రేరిత, వైరస్ సంబంధిత క్యాన్సర్లను నివారించడంలో టీకాలు, స్క్రీనింగ్, యాంటీవైరల్ థెరపీలు కీలకమైన అంశాలు. ఈ రక్షణ చర్యలపై ప్రభుత్వాలు, ఆరోగ్య రంగ సంస్థలు దృష్టి సారించడం ద్వారా వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వచ్చే క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ప్రాణాలను నిలబెట్టుకోవచ్చు. అంతేకాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య పరిస్థితులను కూడా మెరుగుపర్చుకోవచ్చు. అయితే, వైరస్‌లు, క్యాన్సర్ల మధ్య పరస్పర చర్యలపై అంతర్జాతీయంగా పరిశోధనలు కొనసాగుతున్నాయి. కాబట్టి, క్యాన్సర్లను నివారించే దిశగా ఔషధాలు, చికిత్సలు అభివృద్ధి చేసే దిశగా నిరంతర అధ్యయనం, కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

# గుండెల్ని పిండే కాలుష్యం



భారతీయ నగరాల్లో పెరిగిపోతున్న వాయు కాలుష్యం వల్ల గుండెజబ్బులున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వస్తున్నది. వాయుకాలుష్యం ఇతరులకంటే గుండె జబ్బులున్నవారికి మరింత ప్రాణాంతకమని అమెరికా పరిశోధకులు గుర్తించారు. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ, హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సంస్థలతో కలిసి ఇంటర్‌మౌంటెన్ హెల్త్ సంస్థకు చెందిన పరిశోధకులు వాయు కాలుష్యం వల్ల ఆరోగ్య దుష్ప్రభావాలపై అధ్యయనం నిర్వహించారు. క్యూబిక్ మీటర్ గాలిలో 7 నుంచి 20 మైక్రోగ్రాముల కాలుష్య కారకాలు ఉన్న ఢిల్లీ మరికొన్ని నగరాల్లో ఈ అధ్యయనం నిర్వహించారు. గాలి కాలుష్యం 2.5 పీఎం స్థాయిలో ఉన్న ప్రాంతాల్లోని సాధారణ ప్రజలు, గుండె జబ్బుతో బాధపడే వారి నుంచి రక్త నమూనాలను సేకరించి అధ్యయనం చేశారు. వాయు కాలుష్యం వల్ల గుండె జబ్బు బాధితుల రక్త నమూనాల్లో అనేక అనారోగ్యకారకమైన మార్పులు గుర్తించారు. గుండె జబ్బులు ఉన్నవాళ్ల రక్త నమూనాల్లో ఇన్‌ఫ్లమేటరీ బయోమేకర్స్ (%జజూ27, ×రా%-18) చాలా ఎక్కువగా ఉన్నాయని తేలింది. గుండె జబ్బులు లేనివాళ్లలో ఏ మార్పూ కనిపించలేదు. హృద్రోగులు వాయు కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని ఈ అధ్యయనం చెబుతున్నది. ఎంత జాగ్రత్తగా ఉంటే గుండెకు అంత మంచిది.

# కాళన్న స్ఫూర్తి ఎక్కడ?



'పాలనాధికారం దుర్వినియోగం చేసే/ గుండాలకు నేను ద్రోహినే/ అన్యాయాన్నెదిరించడం/ నా జన్మహక్కు నా విధి' అన్న కాళోజీని గుర్తుచేసుకోవాల్సిన సందర్భం ఇది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారసత్వాన్ని చాటే నిర్మాణాలు చేపట్టారు. జిల్లాలకూ, ప్రాజెక్టులకు ఇంకా మరెన్నింటికో తెలంగాణ కీర్తి పతాకలు, స్ఫూర్తి ప్రతీకలుగా నిలిచిన మహానుభావుల పేర్లు పెట్టారు. కుమ్రంభీం, జయశంకర్‌సార్, కాళోజీ వంటి తెలంగాణ పోరాట పటిమకు, తెగువకు మారుపేరైన మహోన్నతుల పేర్లను నిత్య స్మరణీయాలుగా మార్చి నిజమైన నివాళి ఘటించారు. ఆ కోవలో రూపుదిద్దుకున్నదే వరంగల్‌లోని కాళో జీ కళాక్షేత్రం. ఏకశిలా నగరానికి సిగలో పువ్వులా సువిశాలమైన ప్రాంగణంలో మహా సభావేదిక నిర్మాణానికి కేసీఆర్ ప్రణాళికలు వేశారు. ఆ ప్రాంగణంలోనే కాళన్న నిలువెత్తు విగ్రహం చేయించారు. ప్రారంభోత్సవమే తరువాయి అన్న తరుణంలో సర్కారు మారింది. దాదాపుగా పూర్తయిన భవనానికి రంగులు, సున్నాలు వేసి అట్టహాసాలు చేస్తున్నది రేవంత్ ప్రభుత్వం. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండానే ఇదివరక టి సర్కార్ పూర్తిచేసిన రిక్రూట్‌మెంట్‌తో నియామక పత్రాల పంపిణీ పేరిట హంగామా చేసి పేరు కొట్టేయాలని చూసినవాళ్ల నుంచి ఇంతకంటే ఏం ఆశించగలం? ఇంతకూ కాళోజీ పేరుతో ప్రచారం పొందాలని చూస్తున్న కాంగ్రెస్ పాలకుల్లో ఆయన స్ఫూర్తి కించిత్తు అయినా ఉన్నదా అనేది అసలు ప్రశ్న. ఏడాది కావస్తున్నా ఒక్కటంటే ఒక్కటి ప్రజానుకూల నిర్ణయం తీసుకున్నారా? ఒక్క మంచిపనికి శ్రీకారం చుట్టారా? అంతదాకా ఎందుకు, ఏ అస్తిత్వం కోసం కాళోజీ లాంటి మహానుభావులు కొట్లాడారో దానినైనా కాపాడుతున్నారా? తెలంగా ణ పౌడే గిట్టని పరాయి పాలకుల ముందు మోకరిల్లుతున్నారు. నీటి హక్కులను కాటగలుపుతున్నారు. ఇదంతా చాలదన్నట్టుగా ఆనవాళ్లు చెరిపేస్తామని ఎగిరెగిరి పడుతున్నారు. కాళోజీ కళాక్షేత్రం కేసీఆర్ ఆనవాళ్లలో ఒకటి కాదా? ఆ మాటకు వస్తే తెలంగాణే కేసీఆర్ అతిపెద్ద ఆనవాలుగా చరిత్రలో నిలిచిపోయింది. చెరిపేస్తే చెరిగిపోవడానికి అది నీటిమీది రాతకాదు, సువర్ణాక్షరం. ఈర్ష్యాద్వేషాలతో రగిలిపోయే చేతగాని, అనుభవం లేని పాలకు లు రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తున్నరు. ప్రజాపాలన అంటూ ప్రజాకంట క పాలన తెచ్చారు. ప్రశ్నిస్తే కేసులు అరెస్టులంటూ వేధిస్తూ పోలీసు రాజ్యం చెలాయిస్తున్నారు. కాళోజీ బ్రతికి ఉంటే ఇవన్నీ సహించేవా రా? 'దోపిడీ చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతం.. ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతర పెడతం' అని గర్జించాడు కదా. అంతేకాదు, తన పేరిట నిర్మించిన ప్రాంగణంలోనే పోలీ సు జులుం ప్రదర్శిస్తే ఊరుకునేవారా? 'హింస పాపమని యెంచు దేశమున హిట్లరత్వమింకెన్నాళ్లు?' అని ప్రశ్నించిన కాళోజీ నేడు రాష్ట్రాన్నే జైలుగా మార్చి ఎమర్జెన్సీ తరహా పాలన తెస్తే పోనీలే అని సరిపెట్టుకునేవారా? 'మరిచిపోకుండగ గురుతుంచుకోవాలె.. కాలంబు రాగానె కాటేసి తీరాలె' అని కాళన్న చెప్పింది ఈ తరహా పాలకుల గురించే అన్నది గుర్తుంచుకోవాలి.

# నిజం చెప్పకుంటే అబద్ధమే రాజ్యమేలుతుంది



పోరాటాల గడ్డ మన వరంగల్ ఖిల్లా. తెలంగాణ ఉద్యమ నాదాన్ని శిరస్సుపై మోసి భారతదేశానికి ప్రత్యేక రాష్ట్ర వాంఛను పరిచయం చేసింది మన వరంగల్ జిల్లానే. కాకతీయ రాజులు, సమ్మక్క-సారక్కలు అందించిన వారసత్వంతో%రా% దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పౌరుషత్వంతో పిడికిలి బిగించి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావడంలో ప్రధాన భూమిక పోషించిన వరంగల్ జిల్లా ప్రజానీకానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. నిన్న వరంగల్ జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మెప్పు పొందేందుకు గాను వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య వ్యాఖ్యలకు మనందరం సమాధానం చెప్పకపోతే అన్యాయమే రాజ్యమేలుతుంది. నిజాలను, అబద్ధాలుగా మలచాలని చూసినా, అబద్ధాలను నిజాలుగా చేయాలనే ప్రయత్నం చేసినా చరిత్ర ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైద్య రంగానికి సరితూగేలా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెడికల్ కాలేజీలు నిర్మించడమే కాకుండా వరంగల్ నడిబొడ్డున కార్పొరేట్‌ను తలదన్నేలా 24 అంతస్థులతో బహుళ ప్రజా దవాఖాన నిర్మాణం చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌ది. శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంలోనే చేసి చూపెట్టి మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని నిరూపించింది. మీ తండ్రి అయిన కడియం శ్రీహరి నాటి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తుచేసుకో. ప్రజాకవి కాళోజీ నారాయణరావు ధిక్కార స్వర నినాదంతోటే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పడం లో ఎలాంటి సందేహం లేదు. ప్రజల ఐక్యతతో అందిపుచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం మరింత ప్రజ్వరిల్లాలని మన వరంగల్ ప్రత్యేక భూమిక పోషించింది. అందులో భాగంగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికలతో త్రినగరాన్ని సుందరీకరించుకున్నాం. ఎన్నో అంతర్జాతీయ పరిశ్రమలను వరంగల్ జిల్లాకు తీసుకువచ్చి, వరంగల్ ఖ్యాతిని ఖండాంతరాలకు పరిచయం చేసిన నేత కేసీఆర్. కానీ, కొందరు మిడిమిడి జ్ఞానంతో వాస్తవాలను, అవాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, చరిత్ర చెరిగిపోదు కదా? కాకతీయ రాజుల చరిత్రను తిరగరాసేలా.. ముందు తరాలకు భవిష్యత్తు రహదారిని పరిచేందుకు గాను కేసీఆర్ 'మిషన్ కాకతీయ' పేరుతో ప్రతి నీటి బిందువును ఒడిసిపట్టి రేగుముళ్లతో ఉన్న పొలాలను పచ్చని మాగాణిగా మలిచారు. నాడు ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాకవి కాళోజీ నారాయణరావు ను అణచివేయాలని, రాజకీయంగా ఎదగనీయకుండా చేయాలని శతవిధాలుగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. అయితే ఆ పార్టీ నేడు నీతులు మాట్లాడుతుండటం నీచమైన రాజకీయ చర్యగా భావిస్తున్నా. కాళోజీ నామస్మరణ చేసే హక్కు కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం లేదు. నాడు వ్యతిరేకించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు భజనలు చేయడం చూస్తుంటే 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్నట్టుగా ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కాళో జీ నారాయణరావుకు ప్రత్యేక గుర్తింపు ఉండాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ నేతృత్వంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగ ల్ జిల్లా ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఆ సమావేశంలో కాళోజీ కళాక్షేత్ర నిర్మాణానికి పూనుకోవాలని తీర్మానం చేశారు. అనుకున్నదే తడవుగా ప్రత్యేక జీవో ద్వారా నిధులను విడుదల చేసి నిర్మాణ పనుల ను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కరోనా మహమ్మారి కారణంగా నిర్మాణ పనులు కొం చెం ఆలస్యమయ్యాయి. కానీ, కాంగ్రెస్ ప్రభు త్వం ఇప్పుడు చంకలు గుద్దుతూ మేమేదో చేశామన్నట్టు ఊకదంపుడు రాతలతో నిజాలను అబద్ధాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నది. చెరిపేస్తే చరిత్ర చెరిగిపోతుందా? నిజానిజాలేమిటో ప్రజలకూ తెలుసు. రాష్ట్రవ్యాప్తంగా చూసుకున్నట్టయితే వెలుగులు విరజిమ్మేలా.. కండ్లు మిరుమిట్లు గొలిపేలా దశాబ్ద కాలంలో జరిగిన అభివృద్ధే తప్ప.. రాష్ట్రంలో గత ఏడాది కాలం గా జరిగిన అభివృద్ధి శూన్యం అనేది నూటికి నూరుపాళ్లు నిజం. నాటి ప్రభుత్వ ప్రగతి చక్రాలతో వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్య, వైద్యం, పర్యాటకం, సాంస్కృతిక, ఉపాధి అన్నిరంగా ల్లో కేసీఆర్ తనదైన ప్రత్యేక చొరవను చూపించారు. ఒక్క వరంగల్ జిల్లానే కాదు, రాష్ట్రం మొత్తం అభివృద్ధి పథంలో దూసుకుపోయిం ది. కానీ, నేడు రాష్ట్రంలో చీకట్లు అలుముకున్నాయి. దశాబ్ద కాలపు అభివృద్ధిపై కారుమబ్బులు కమ్ముకున్నాయి. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క పచ్చగా ఉన్న ప్రాంతం ఒక్కసారిగా తీరు మారింది. ఇది నేనొక్కదాన్నే చెప్తున్న వాస్తవం కాదు, రాష్ట్ర పరిస్థితిని చూసిన ప్రజలందరూ ముక్తకంఠంతో ఘోషిస్తున్నది. రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ జిల్లాకు ప్రాణం పోసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం. హైదరాబాద్ అభివృద్ధికి ఏ మాత్రం తీసిపోకుండా వరంగల్‌కు అంతే ప్రాధాన్యం కల్పించింది తెలంగాణ తొలి ప్రభుత్వం. అభివృద్ధికి చిరునామాగా మారుస్తూ జాతీయ కంపెనీ మెగా టెక్స్‌టైల్ పార్కును సైతం తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించిన ఘనత నాటి కేసీఆర్ ప్రభుత్వానిది. అభివృద్ధి పథాన దూసుకువెళ్తున్న తెలంగాణను అణగదొక్కాలని నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాడు ఆంధ్రా తొత్తులతో కలిసి కుట్రలు చేసిన విషయం తెలంగాణలోని ప్రతీ పౌరునికి తెలుసు. ఆ కుట్రలను ఛేదించి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రత్యేక ఖ్యాతిని గడించి యావత్ ప్రపంచాన్ని మనవైపు తిప్పుకునేలా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. నిరంత రం అభివృద్ధి మంత్రంతో, సంక్షేమ పథకాల తో, ప్రజారంజకమైన పరిపాలనను అంది స్తూ.. సబ్బండ వర్గాలను గుండెకు హత్తుకున్న చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఈ ప్రాంత బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలతో దేశానికి వన్నె తెస్తే, ఢిల్లీలో తన చితికి కట్టెపుల్ల కూడా ఇవ్వని కాంగ్రెస్ పార్టీ పీవీ గురించి మాట్లాడటం మరీ విడ్డూరం. జాతీయ రహదారులకు, తెలంగాణ రాష్ట్ర అంతర్గత రోడ్లను అనుసంధానం చేస్తూ అభివృద్ధి చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నిజాలను, అబద్ధాలుగా మలచాలని చూసినా, అబద్ధాలను నిజాలుగా చేయాలనే ప్రయత్నం చేసినా చరిత్ర ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైద్య రంగానికి సరితూగేలా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా మెడికల్ కాలేజీలు నిర్మించడమే కాకుండా వరంగల్ నడిబొడ్డున కార్పొరేట్‌ను తలదన్నే లా 24 అంతస్థులతో బహుళ ప్రజా దవాఖాన నిర్మాణం చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌ది. శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభు త్వం దశాబ్ద కాలంలోనే చేసి చూపెట్టి మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని నిరూపించింది. మీ తండ్రి అయిన కడియం శ్రీహరి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తుచేసుకో. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకొని అధిష్ఠానానికి చేరవేయడమే తప్ప అంతకుమించిందేమీ ఉండదు. తెలంగాణ రాష్ట్రం నలువైపులా మరింత అభివృద్ధి సాధించాలంటే అదొక్క బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని తెలుసుకో. మణిపూర్ లాంటి ఘటనలు రాష్ట్రంలో ఎన్నో చూస్తున్నాం. అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదు. ఢిల్లీకి డబ్బు ల మూటలు అప్పజెప్పడంతోనే ఆ పార్టీకి సరిపోతున్నది. అధికార జులుంతో, పోలీసు బలగాలతో గిరిజన తండాలపై దాడులు చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది. గిరిజనులు తమ భూములను అప్పనంగా అప్పజెప్పాలని రైతులకు సంకెళ్లతో బేడీ లు వేసి, అమాయకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన రాక్షస ప్రభుత్వం ఇది. ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం అంటూ పోలీసు బలగాలతో చేస్తు న్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో మిగిలిపోవడం ఖాయం.

# ఏకీకరణతో లక్ష్యం నెరవేరేనా?




దేశంలోని 43 గ్రామీణ బ్యాంకులను 28కి కుదించేందుకు గాను కేంద్రం నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 4న గ్రామీణ బ్యాంక్ చైర్మన్లకు, వాటి స్పాన్సర్ బ్యాంక్‌ల ఎండీలకు ఈ విషయాన్ని లేఖ ద్వారా తెలియజేసింది. ఒక రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ అనేది ఈ విలీనానికి ప్రధాన ప్రాతిపదిక. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఈ ప్రక్రియ పూర్తికావచ్చు. ఇదే జరిగితే తెలంగాణ రాష్ట్రం మొత్తానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ఏర్పడుతుంది. దాని పేరు 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' అని ఉంటుంది. దేశవ్యాప్తంగా రాష్ట్రం పేరుతో గ్రామీణ బ్యాంక్‌ల పేర్లు మారిపోయాయి. ప్రస్తుతం తెలంగాణలో రెండు గ్రామీణ బ్యాంక్‌లు పనిచేస్తున్నాయి. 18 జిల్లాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, మిగతా 15 జిల్లాలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలందిస్తున్నాయి. ఈ రెండింటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ బ్యాంక్‌గా వ్యవహరిస్తున్నది. వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ తర్వా త కూడా అవి గ్రామాల్లో తమ శాఖల ను తెరవడానికి ముందుకురాలేదు. స్థాయికి తగ్గ వ్యాపారం లభించక ఇప్పటికే తమ గ్రామీణ శాఖలు నష్టాల్లో ఉన్నాయని కేంద్రానికి అవి మొర పెట్టుకున్నాయి. చివరికి ఆనాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం ఆర్బీఐ మాజీ గవర్నర్ నరసింహన్ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసింది. ఆ కమిటీ సూచనల ప్రకారం తక్కువ ఖర్చుతో 'వాణిజ్య బ్యాంకు విధానాలు, గ్రామీణ ప్రజల అవసరాలు' కలిసే రీతిలో గ్రామీణ బ్యాంక్‌ల రూపకల్పన జరిగింది. గ్రామీణ బ్యాంక్ మూలధనంలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 35 శాతం స్పాన్సర్ బ్యాంక్, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాలుంటాయి. అలా బాధ్యతలు, లాభనష్టాలు మోసేందుకు మూడింటి భాగస్వామ్యం అవసరమైంది. 1975లో ప్రథమ గ్రామీణ బ్యాంక్ యూపీలోని మొరాదాబాద్‌లో ఏర్పడింది. 1976లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల చట్టం వచ్చింది. అలా పదేండ్ల కాలంలో దేశవ్యాప్తంగా 196 గ్రామీణ బ్యాంక్‌లు విస్తరించాయి. బ్యాంక్‌ల వ్యాపార లక్ష్యం ఆర్థిక లాభం కాగా, గ్రామీణ బ్యాంక్‌ల లక్ష్యం మాత్రం సామాజిక లాభంగా ప్రభుత్వం గుర్తించిం ది. వాటి నష్టాలను నష్టాలుగా భావించలేదు. రైతులకు, గ్రామీణులకు అవి అందిస్తున్న ఆర్థిక సేవలనే లాభాలుగా పరిగణించింది. అయితే, 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణల రాకతో ప్రభుత్వరంగ సంస్థలపై కేంద్ర దృక్కోణం మారిపోయింది. నష్టా ల్లో ఉన్నవి కూడా లాభాల బాట పట్టక తప్పదు. అప్పటికే గ్రామీణ భారతంలో ప్రధాన పరపతి సంస్థగా వేళ్లూనుకున్న గ్రామీణ బ్యాంక్‌ల నిర్వహణ ఖర్చులను తగ్గించాలనుకున్నది. అలా 2004-05లో మొదలైన వీటి సంఖ్య తగ్గింపు ప్రక్రియ దశలవారీగా సాగి 2020-21 నాటికి 196 నుంచి 43కు చేరింది. ఒక రాష్ట్రంలో ఒక స్పాన్సర్ బ్యాంక్‌కు ఒకే గ్రామీణ బ్యాంకు ఉండాలనే నిబంధనతో ఉమ్మడి ఏపీలో ఉన్న 16 గ్రామీణ బ్యాంకులు 6గా మారాయి. తెలంగాణ విషయానికి వస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అధీనంలో కరీంనగర్ జిల్లాకు చెందిన శాతవాహన గ్రామీణ బ్యాంక్, నిజామాబాద్ జిల్లాలోని శ్రీరామ గ్రామీణ బ్యాంక్, ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని శ్రీ సరస్వతి గ్రామీణ బ్యాంక్, రంగారెడ్డి జిల్లా గోల్కొండ గ్రామీణ బ్యాంక్ ఉండేవి. విలీన ప్రక్రియలో భాగంగా మార్చి 2006లో ఈ 4 గ్రామీ ణ బ్యాంక్‌లు కలిసి దక్కన్ గ్రామీణ బ్యాంకు ఏర్పడింది. ఆ తర్వాత హైదరాబాద్ జిల్లాను కూడా ఇం దులో కలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక 2014, అక్టోబర్‌లో బ్యాంక్ పేరును తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా మార్చారు. తెలంగాణలోని మిగతా ఐదు జిల్లాల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మూడు గ్రామీణ బ్యాంక్‌లున్నాయి. వాటితోపాటు ఏపీలోని శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంకు కలిసి ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్‌గా ఏర్పడింది. 2016లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ విలీనం కావడంతో తెలంగాణలోని రెండు గ్రామీణ బ్యాంక్‌ల స్పాన్సర్ బ్యాంక్ ఒక్కటైంది. స్పాన్సర్ బ్యాంక్ పరంగా గ్రామీ ణ బ్యాంక్‌లు కలిపివేస్తున్నందున టీజీబీ, ఏపీజీవీబీలు రెండు కలిసిపోవాలి. కొత్తగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ప్రతిపాదన తెచ్చినందున తెలంగాణలోని నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, మెదక్, ఖమ్మం, ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఏపీజీవీబీ శాఖలను టీజీబీలో కలపాలి. అలా కొత్తగా 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' పురుడు పోసుకుంటుంది. ఈ ఏడాది మొదట్లోనే రాష్ట్రానికి ఒక గ్రామీణ బ్యాంక్ అనే ప్రతిపాదనను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెరపైకి తెచ్చినా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏపీజీవీబీ ఉండటంతో చర్చ ముందుకు సాగలేదు. ఏపీజీవీబీ శాఖలు రెండు రాష్ట్రాల్లో ఉన్నందున ఆ వాటా లెక్కలను రెండు రాష్ట్రాలు కలిసి తేల్చుకోవాలి. నిజానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే రాష్ట్రానికి చెందిన 15 శాతం వాటా పరిస్థితి తెలుసుకొని ఉండాలి. కానీ, అలా జరగలేదు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ కాబట్టి హన్మకొండలో ఉన్న ఏపీజీవీబీ ప్రధాన కార్యాలయం తరలిపోతున్నది. పైగా ఏపీలోని గ్రామీణ బ్యాంక్‌లకు కెనరా బ్యాంక్ స్పాన్సర్ కానున్నది. ఏపీజీవీబీ వాటాను తెలంగాణలో ఎస్‌బీఐ, ఆంధ్రలో కెనరా బ్యాంకు పంపకాలు చేసుకోవాలి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టవలసిన అవసరం ఉన్నది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 29 - 05 - 2025

# కేంద్ర 'గణన' ఓ ఎత్తుగడ



కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఇది రాహుల్‌గాంధీ సాధించిన విజయమని కాంగ్రెస్ నాయకులు సంబురపడుతున్నారు. కానీ, ప్రధాని ఎత్తుగడలను పరిశీలిస్తే అసలు విషయం బోధపడుతుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కులగణనపైనే ప్రధానంగా ప్రచారం సాగింది. కులగణన జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా.. కులం పేరుతో విడదీయడానికి ప్రయత్నిస్తున్నారని, విడిపోతే చెడిపోతామని కులగణనకు వ్యతిరేకంగా ప్రధాని మోదీ బలంగా గళం వినిపించారు. తీరా చూస్తే మహారాష్ట్రలో బీజేపీ కూటమి భారీ విజయం సాధించింది. బీజేపీ మొదటినుంచి కులగణనను వ్యతిరేకిస్తూ వచ్చింది. 'హిందువులం బంధువులం' అనే ఆర్ఎస్ఎస్ నినాదం పైకి వినిపించకపోయినా.. కాంగ్రెస్, ఇతర పక్షాలు కులగణన అంశాన్ని తెరపైకి తెచ్చిన ప్రతీసారి విడిపోతే చెడిపోతామని బీజేపీ చెబుతూ వస్తున్నది. అలాంటి బీజేపీ ప్రభుత్వం హఠాత్తుగా ఈసారి జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టనున్నట్టు ప్రకటించడం గమనార్హం. ఈ మేరకు ఏప్రిల్ 30న జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. మన దేశంలో తొలుత బీహార్‌లో కులగణన జరిగింది. తర్వాత తెలంగాణ, కర్ణాటకలో నిర్వహించారు. కర్ణాటకతోపాటు తెలంగాణలో కులగణన తప్పులతడకగా ఉందని విమర్శలు వచ్చాయి. తమ కులం జనాభాను తగ్గించారని కొన్ని సామాజికవర్గాలు ఆరోపణలు చేశాయి. అధికార పార్టీ నాయకులు సైతం కులాల లెక్కలు సరిగ్గా లేవని విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో జరిగిన కులగణన రాజకీయంగా ఉపయోగపడవచ్చేమో కానీ, అవి చట్టబద్ధం కావు. జనాభా లెక్కల సేకరణ అంశం కేంద్రం పరిధిలోనిది కావడమే అందుకు కారణం. ఆ విషయం తెలిసినా రాజకీయ కారణాలతో కొన్ని రాష్ట్రాలు కులాల లెక్కలు తీస్తూనే ఉన్నాయి. కులగణన చేపట్టాలని భారత్ జోడో యాత్ర సమయంలో రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇది రాహుల్ విజయమని కాంగ్రెస్ నాయకుల ప్రచారం. ఇది సమాజ్‌వాదీ పార్టీ విజయమనేది అఖిలేష్ యాదవ్ అభిప్రాయం. ఇది మన విజయమని బీహార్ పాలకుల వాదన. జనతా దళ్, లోక్ జనశక్తి, ఎన్సీపీ, డీఎంకే పార్టీలు తమ విజయమని చెప్పుకోగా, బీజేపీ మిత్రపక్షాలు జేడీయూ, ఎల్‌జేపీ (రాం విలాస్ పాశ్వాన్) పార్టీలు తమ విజయమని ప్రకటిస్తున్నాయి. కులగణన డిమాండ్ చేయడమంటే దేశ ద్రోహమేనని, దేశాన్ని కులం పేరుతో విభజించే ప్రయత్నమని మొన్నటివరకు విమర్శించిన బీజేపీ సైతం ఇది మోదీ సామాజిక విప్లవమని గొప్పగా చెప్తున్నది. ఈ విజయం ఎవరిదనే విషయాన్ని పక్కనపెడితే ఇప్పటి వరకు స్వతంత్ర భారతంలో కులగణన చేయలేదనేది వాస్తవం. కులగణన వల్ల దేశంలో ఏ సామాజికవర్గం వారు ఎంత మంది ఉన్నారనే విషయం తేటతెల్లమవుతుంది. తద్వారా సామాజిక, రాజకీయరంగాల్లో ఆయా కులాలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం వద్ద లెక్కలు అందుబాటులో ఉంటాయి. అయితే, కులగణన తమ విజయమని కాంగ్రెస్ చెప్పుకొంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఐదు దశాబ్దాల పాటు అధికారంలో ఉన్నా సామాజిక న్యాయం కోసం కులగణన చేయాలనే ఆలోచన రానందుకు కూడా కాంగ్రెస్ బాధ్యత వహించాలి. కులగణనను అంత తీవ్రంగా వ్యతిరేకించి, చివరకు బీజేపీ నాయకులూ ఊహించని, ఆశించని విధంగా ఎలాంటి ముందస్తు ప్రచారం లేకుండా హఠాత్తుగా మోదీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల తాత్కాలికంగా రాహుల్‌గాంధీకి క్రెడిట్ రావచ్చు. కానీ, కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకునే మోదీ ఆ పార్టీకి ఉపయోగపడే నిర్ణయం తీసుకుంటారా? ఇక్కడే అసలు మతలబు ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్ చేతిలో ఉన్న ఏకైక ఆయుధం కులగణన. మైనారిటీ మంత్రం కూడా కాంగ్రెస్‌ను గట్టెక్కించలేకపోతున్నది. కాంగ్రెస్ ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు రెండేండ్లలోపే తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నాయి. తెలంగాణలో పాలన, హామీ ల అమలు చూసి తమను గెలిపించాలని మహారాష్ట్రలో కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేసింది. కానీ, బీజేపీకి ఊహించని మెజారిటీ వచ్చిం ది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు ప్రయోజనం కలిగించే నిర్ణయం మోదీ ఎందుకు తీసుకుంటారు? కాంగ్రెస్ చేతిలో ఉన్న చివరి ఆయుధాన్ని సైతం లాగేసుకోవడానికే మోదీ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. సాధారణంగా 2025లో జనాభా లెక్కల సేకరణ ప్రారంభం కావాలి. లెక్కల సేకరణ పూర్తయిన తర్వాత అధికారికంగా ప్రకటించడానికి రెండేండ్ల సమయం తీసుకుంటారు. ఇప్పటికే ఈ ఏడాది ప్రథమార్ధం చివరికి వచ్చేశాం. ఇంకా జనాభా లెక్కల సేకరణ మొదలుకాలేదు. అంటే 2029లో జరిగే పార్లమెంట్ ఎన్నికల నాటికి జనాభా లెక్కల సేకరణ పూర్తి చేసి, అధికారికంగా ప్రకటించే అవకాశాలు తక్కువే. కులగణన చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకున్నందున ఇకపై కులగణన కోసం కాంగ్రెస్ డిమాండ్ చేయలేదు. ముందుగానే రాహుల్‌ను మోదీ కట్టడి చేసేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అంశానికి, కులగణన నిర్ణయానికి ఓ సారూప్యత ఉన్నది. 2004 ఎన్నికలకు ముందు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేయగా, ఉచిత విద్యుత్తు ఇస్తే కరెంట్ తీగలు బట్టలు ఆరేసుకోవడానికి పనికొస్తాయని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయాక టీడీపీ తొలి సమావేశంలోనే తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. సంస్కరణలవాది అని బాబును ఆకాశానికెత్తిన మీడియా సైతం ఏంటీ ఈ యూటర్న్ అని విమర్శించింది. ఈ హామీ అసలు ఉద్దేశం ఏమిటనేది పార్టీ నేతలకు చంద్రబాబు వివరించారు. 'మనం ఉచిత విద్యుత్తు సాధ్యం కాదని వాదించినంతకాలం అది కాంగ్రెస్‌కు మైలేజీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో సైతం ఇదే ప్రధాన అంశమైతే మనకు ఇబ్బంది. యూటర్న్ అని మీడియా చెప్పినా ఫర్వాలేదు. మేం కూడా ఉచిత విద్యుత్తు ఇస్తామని ప్రకటిస్తే ఆ అంశం ఎన్నికల్లో ప్రధానాంశం కాకుండాపోతుంది. మనకు కావలసింది అదే' అని చంద్రబాబు పార్టీ నేతలతో చెప్పారు. ఇప్పుడు మోదీ సరిగ్గా అదే చేశారు.

# పొరుగుకు నీటికోట తాళాలు



తలాపున పారుతున్న గోదారిగంగను కొండలెక్కించుకున్నం. సాగునీటికి, తాగునీటికి ఢోకా లేకుండా వరుస ఎత్తిపోతలతో నీటికి నడకలు నేర్పినం. నీరు పారింది. తెలంగాణ సాగు బాగుపడింది. నెర్రెలుబారిన నేల దేశానికే అన్నపూర్ణగా ఎదిగింది. ఇదంతా కేసీఆర్ సాధించిన విజయ గాథ. కానీ, ఇప్పుడు మన నీటికోట తాళాలను తెలంగాణ విరోధుల చేతికిస్తున్నారు. గోదారిని చెరబట్టేందుకు పొరుగు సీఎం చంద్రబాబు, దూరాలకు తరలించుకుపోయేందుకు ప్రధాని మోదీ ఎత్తులు వేస్తున్నారు. గోదారిని కొల్లగొట్టి, తెలంగాణను ఎండబెట్టే దారుణానికి ఒడిగడుతున్నారు. చంద్రబాబు పోలవరం రిజర్వాయర్‌ను విస్తరించి బొల్లపల్లి రిజర్వాయర్‌కు అటునుంచి బనకచర్లకు నీటిని మళ్లించేందుకు పావులు కదుపుతున్నారు. 200 టీఎంసీలకుపైగా నీటిని ఎగరేసుకుపోయే పన్నాగమిది. జాతీయ ప్రాజెక్టుగా చెప్పుకొనే పోలవరంలో కేం ద్రం అనుమతి లేకుండానే మార్పులుచేర్పులు చేయాలంటే సాధ్యమా? అంటే ఢిల్లీ మిలాఖతు కూడా ఇందులో ఉందని స్పష్టంగా అర్థమవుతున్నది. దరఖాస్తులు లేవు, అనుమతులూ లేవు. కానీ, పోలవరం-బనకచర్ల లింకుకు కేంద్రం రూ.3 వేల కోట్లు ఇస్తానని చెప్పడమే అందుకు తార్కాణం. చంద్రబాబు అధికారంలోకి రాగానే బనకచర్లను ఎత్తుకోవడం, అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన కొత్తలోనే ఇదే అదనుగా గోదావరి-కావేరి అనుసంధానం ప్రతిపాదనను కేంద్రం బయటకు తేవడం కాకతాళీయం ఏమీ కాదు. పోలవరాన్ని పరుగులు పెట్టించడానికి ఏకంగా ప్రధాని రంగంలోకి దిగడం గమనార్హం. గోదారి జలాలు తెలంగాణకు దక్కకుండా ఎగరేసుకుపోయి ఎక్కడెక్కడో జలసంతర్పణ చేస్తామనటం విడ్డూరం. ఏపీ, కేంద్రం ఈ విషయంలో తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయనేది నూటికి నూరుపాళ్ల వాస్తవం. ఇలా రెండువైపుల నుంచి జరుగుతున్న దాడి వల్ల తెలంగాణ ప్రయోజనాలు గోదారిలో మునిగిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ జలదోపిడీకి సీఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండింతలుగా వంతపాడుతున్నది. ఒకటి, తెలంగాణ గోదారి జలాల హక్కులను కాపాడటంలో నిర్లిప్తంగా ఉండిపోవడం. రెండు, తెలంగాణ గోదారి జలాలు గరిష్ఠంగా వినియోగించుకునేందుకు మహత్తరమైన వ్యవస్థను కలిగిన కాళేశ్వరాన్ని కేవలం మేడిగడ్డలోని ఒక్క పిల్లర్ కుంగిపోయిందనే సాకుతో కాటగలపడం. మన ప్రాజెక్టులను మనమే నిర్వీర్యం చేసుకొని పొరుగువారి, ఇంకా అవతల ఉన్నవారి ప్రాజెక్టులు నింపేందుకు నీటిని వదిలేయడం మన కన్నును మనమే పొడుచుకోవడం తప్ప మరొకటి కాదు. పొరుగు రాష్ట్రం, కేంద్రం అడుగడుగునా కాళ్లల్లో కట్టెలు పెట్టినా తెలంగాణ నీటిహక్కును కాపాడేందుకు కేసీఆర్ తెగించి కొట్లాడారు. కాళేశ్వరం వంటి అద్భుతమైన, అద్వితీయమైన ప్రాజెక్టును కట్టారు. కానీ, ఇప్పుడు అదంతా గోదారిలో కలిపి పొరుగు జలదోపిడీకి గేట్లు ఎత్తేందుకు సిద్ధమయ్యారు కాంగ్రెస్ పాలకులు. పైనుంచి మహారాష్ట్ర ప్రాజెక్టుల వల్ల గోదారి నీళ్లు మనకు ఎటూరావు. దిగువన వస్తాయన్న చోట కట్టిన ప్రాజెక్టును చేజేతులా చంపి పొరుగువారికి తోడుపడాలని తహతహలాడుతున్నారు. మరి తెలంగాణ ప్రజానీకం, ముఖ్యంగా రైతాంగం ఏం కావాలి? అనేది ప్రశ్న.

# కాఫీ తాగడానికే కాదండోయ్ ఇలా తలస్నానం చేస్తే తెల్లజుట్టు నల్లగా మారి పొడుగ్గా పెరుగుతుందట..





జుట్టు బలంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. ఇందుకోసం కాఫీ పౌడర్‌లో కావాల్సినంత కొబ్బరి నూనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. 20 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. ఇలా కనీసం వారానికి రెండు సార్లు చేయాలి. కాఫీ పౌడర్ తో వారం లో 2 సార్లు ఇలా మాస్క్ వేసుకుంటే జుట్టు నల్లగా మారే అవకాశముంది. కాఫీ మంచి సౌందర్య సాధనంగా పనిచేస్తుంది. అందాన్ని కాపాడడంలో కాఫీ కీ రోల్ పోషిస్తుంది. కాఫీని వాడడం వల్ల చర్మానికి, జుట్టుకి ఎంతో మేలు చేస్తుంది. కాఫీ మిశ్రమంతో జుట్టు బలంగా, మెరుస్తూ ఉండేలా చేసుకోవచ్చు.. అదేలాగంటే కాఫీ పౌడర్ తో చేసిన హెయిర్ మాస్క్ కురులకు మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. జుట్టు బలంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. ఇందుకోసం కాఫీ పౌడర్‌లో కావాల్సినంత కొబ్బరి నూనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. 20 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. ఇలా కనీసం వారానికి రెండు సార్లు చేయాలి. కాఫీ పౌడర్ తో వారం లో 2 సార్లు ఇలా మాస్క్ వేసుకుంటే జుట్టు నల్లగా మారే అవకాశముంది. జుట్టు సంరక్షణలో కాఫీని వాడేందుకు మరో పద్ధతి కూడా ఉంది. ఇందుకోసం ఒక గిన్నెలో కప్పు పెరుగు, చెంచా కాఫీపొడి, అరచెక్క నిమ్మరసం వేసి బాగా కలుపుకోవాలి.. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పూర్తిగా పట్టించాలి. తలంతటా పూర్తిగా అప్లై చేసిన అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే చాలు. ఈ ప్యాక్‌తో జుట్టుకు మంచి కండిషనర్‌లా పనిచేసి కేశాలకు మృదువు, మెరుపును తెస్తుంది. మరోక పద్ధతిలో ఒక స్పూన్ కాఫీ పొడి, మయోనైజ్, గ్లిజరిన్ తీసుకుని బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి శిరోజాల చివర్ల వరకు స్మూత్‌గా అప్లై చేసుకోవాలి. సుమారు అరగంట నుంచి 45 నిమిషాల పాటు ఆరనిచ్చి తక్కువ గాఢత కలిగిన షాంపుతో స్నానం చేస్తే చాలు. కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి, శిరోజాలు చిట్లకుండా సంరక్షిస్తుంది.

**రూ.51 కోట్ల విలువైన బంగారు టాయిలెట్ చోరీ.. దొంగకు ప్రత్యేక శిక్ష!**

కాఫీ తో మరో పద్ధతిలో కూడా హెయిర్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం ఒక స్పూన్ కాఫీ పొడికి రెండు విటమిన్ ఈ క్యాప్సుల్స్ కలిపి తలంతటా రాసి అరగంట ఆరనివ్వాలి. ఆ తరువాత గోరు వెచ్చని నీటితో వాష్ చేసుకోవాలి. క్రమం తప్పకుండా తరచూ ఇలా చేస్తూ ఉంటే.. కొద్దిరోజుల్లోనే నల్లటి ఒత్తైన జుట్టు మీ సొంతమవుతుంది.

# ఒంట్లో కొలెస్ట్రాల్ మాయం చేసే బ్లాక్ చాక్లెట్.. మ్యాజిక్ తెలిస్తే





బ్లాక్ చాక్లెట్ తింటే గుండె పనితీరు కూడా మెరుగుపడుతుందని కొంతమంది ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల నొప్పులు కూడా తొలగిపోతాయి. దీనివల్ల శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు తప్పకుండా బ్లాక్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది చాక్లెట్స్ అంటే దాదాపు అందరికీ ఇష్టమే.. అయితే, చాక్లెట్స్‌లో డార్క్ చాక్లెట్ తినడం వల్ల కలిగే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అందుకే చాలా మంది తరచూ డార్క్ చాక్లెట్స్ తింటుంటారు. డార్క్ చాక్లెట్లలో ఉండే కోక్ శరీరానికి చాలా ప్రయోజనాలు కలిగిస్తుంది. ముఖ్యంగా రక్తపోటును తగ్గించడంలో డార్క్ చాక్లెట్లు బాగా ఉపయోగపడతాయి. బ్లాక్ చాక్లెట్లో దీ, జు, ఖ% విటమిన్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. డార్క్ చాక్లెట్లు ఎండార్ఫిన్ విడుదలను ప్రోత్సహిస్తాయి. ఎండార్ఫిన్ ఒత్తడి వల్ల దుష్ప్రభావాలను తగ్గించి, ప్రశాంతతను, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. డార్క్ చాక్లెట్లలో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. డార్క్ చాక్లెట్లలో ఉండే ఫ్లేవనాయిడ్స్ మన శరీరానికి చాలా ముఖ్యం. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. హృదయ సంబంధ సమస్యలను తగ్గిస్తాయి. డార్క్ చాక్లెట్లు ఇన్సులెన్స్ రెసిస్టెన్స్‌ను తగ్గించి, మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. అయితే, బ్లాక్ చాక్లెట్స్ తినటం వల్ల కూడా అంతే ఆరోగ్యం అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బ్లాక్ చాక్లెట్ లో ప్రత్యేకమైన కెఫీన్ ఉంటుంది. ఇది ఎంతగానో శరీరానికి సహాయపడుతుంది. ప్రతిరోజు బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా సులభంగా తగ్గిపోతాయి. బ్లాక్ చాక్లెట్‌లో లభించే పొటాషియం గుండెకు కూడా ఎంతో మేలు చేస్తుంది. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధులను రాకుండా రక్షిస్తుంది. ముఖ్యంగా శరీరంలోని కొలెస్ట్రాల్ పరిమాణాలు పెరగడం వల్ల ఎదురయ్యే సమస్యల నుంచి కూడా బ్లాక్ చాక్లెట్ రక్షిస్తుంది. బ్లాక్ చాక్లెట్ తింటే గుండె పనితీరు కూడా మెరుగుపడుతుందని కొంతమంది ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల నొప్పులు కూడా తొలగిపోతాయి. దీనివల్ల శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు తప్పకుండా బ్లాక్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది.

# పచ్చి క్యారెట్ వర్సెస్ ఉడికించిన క్యారెట్.. ఏది బెస్ట్? ఇది తెలిస్తే మీ అభిప్రాయం మార్చుకుంటారు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు నిత్యం వాడుకలో ఉండే ఒక కూరగాయ. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం అందించే క్యారెట్‌లను పచ్చిగా తింటే ఎక్కువ లాభమా, లేదా వండినవి తింటే ఎక్కువ ప్రయోజనమా అనే చర్చ తాజాగా మొదలైంది. జిమ్ ట్రైనర్ రాల్టన్ డిసౌజా చేసిన ఒక వైరల్ వీడియో ఈ సంభాషణకు తెర లేపింది. క్యారెట్‌లోని కీలక పోషకాలను శరీరం ఎలా గ్రహిస్తుంది? పచ్చివి, వండినవి రెండింటిలో ఏది ఉత్తమం? వంటి అంశాలపై ఇప్పుడు లోతుగా పరిశీలిద్దాం. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు ఒక ప్రధాన ఆహార పదార్థం. అవి రుచిని, పోషకాలను అందిస్తాయి. పచ్చిగా తిన్నా, వండినా అవి పోషకమైనవే. అయితే, క్యారెట్‌ల ఆరోగ్య ప్రయోజనాలను పూర్తిగా పొందడానికి వాటిని ఎలా తినాలి? పచ్చి క్యారెట్‌లు ఆరోగ్యకరమా, వండినవి ఆరోగ్యకరమా అనే అంశంపై జిమ్ ట్రైనర్ రాల్టన్ డిసౌజా విడుదల చేసిన కొత్త వీడియో ఒక ఆసక్తికరమైన చర్చను లేవనెత్తింది.

**పచ్చిదా.. వండినదా.. ఏది తినాలి?**

క్యారెట్‌లలో బీటా-కెరోటిన్ ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. విటమిన్ ఎ కళ్ళకు, రోగనిరోధక వ్యవస్థకు, చర్మానికి ముఖ్యమైన పోషకం. అయితే, డిసౌజా గుర్తుచేసినట్లుగా, మీరు పచ్చి క్యారెట్‌లను తిన్నప్పుడు, మీ శరీరం కేవలం 3 నుండి 4 శాతం బీటా-కెరోటిన్‌ను మాత్రమే గ్రహిస్తుంది. అయితే, క్యారెట్‌లను వండటం వల్ల బీటా-కెరోటిన్ శోషణ దాదాపు 40 శాతం వరకు పెరుగుతుంది. అంటే, క్యారెట్‌లను ఆవిరి పట్టడం, ఉడికించడం లేదా పాన్-ఫ్రై చేయడం ద్వారా వాటిని మరింత ఆరోగ్యకరంగా మార్చవచ్చు. విటమిన్ ఎ కొవ్వులో కరిగేది కాబట్టి, అది శరీరానికి సులభంగా అందడానికి వండిన క్యారెట్‌లకు కొద్దిగా నెయ్యి లేదా నూనెను జోడించమని కూడా ఆయన సిఫార్సు చేస్తున్నారు.



**క్యారెట్ వివాదంపై నెటిజన్ల స్పందన**

ఈ చర్చ ఇప్పుడు సోషల్ మీడియాకు విస్తరించింది, చాలా మంది తమ అభిప్రాయాలను పచ్చి క్యారెట్‌లు లేదా వండిన క్యారెట్‌లను తినే ఉత్తమ పద్ధతిపై పోస్ట్ చేస్తున్నారు. కొందరు వినియోగదారులు పచ్చి క్యారెట్‌లను క్రంచీగా, రుచికరమైన స్నాక్‌గా ఇష్టపడుతున్నామని పేర్కొన్నారు. మరికొందరు క్లాసిక్ వంటకాలైన సబ్జీలు, ఖిచిడి వంటి వాటిలో వండిన క్యారెట్‌లను ప్రధానంగా ఉపయోగిస్తారని ఎత్తి చూపారు. ఒక వినియోగదారుడు అయితే, ఇది 'గాజర్ కా హల్వా'ను ఆస్వాదించడానికి మరో సాకు అని సరదాగా వ్యాఖ్యానించారు.

**పచ్చి క్యారెట్‌లు లేదా వండినవి ఏవి తినాలి?**

పచ్చివి, వండిన క్యారెట్‌లకు వాటికవే ప్రయోజనాలు ఉన్నాయి. పచ్చి క్యారెట్‌లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండిన అనుభూతిని ఎక్కువసేపు కలిగిస్తుంది జీర్ణక్రియ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. దీనికి విరుద్ధంగా, క్యారెట్‌లను వండటం వల్ల పోషకాల శోషణ పెరగవచ్చు మరియు ఆహార విషయాన్ని తగ్గించవచ్చు. పోషకాహార నిపుణులు క్యారెట్‌లను ఆవిరి పట్టాలని లేదా సగం ఉడికించాలని, వాటి పోషక విలువలు అలాగే ఉండేలా అతిగా ఉడికించకూడదని సిఫార్సు చేస్తున్నారు. చివరికి, క్యారెట్‌లను తినడానికి ఉత్తమ పద్ధతి వ్యక్తిగత అభిరుచి పోషకాహార అవసరాలపై ఆధారపడి ఉంటుంది. మీరు వాటిని పచ్చిగా ఇష్టపడినా లేదా వండినవి ఇష్టపడినా, మీ ఆహారంలో క్యారెట్‌లను చేర్చడం మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన పద్ధతి.


# పాస్తా వేడిగా కాదు.. ఫ్రిజ్‌లో ఉంచి 6-7 గంటల తర్వాత తిన్నారంటే..! నమ్మలేని లాభాలు





పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? మనకు తెలియదుగానీ.. కొన్ని ఆహారాలు శరీరంపై ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. కానీ రోజువారీ జీవనంలో అన్నింటినీ కలిపేసి భోజనంలో వినియోగిస్తుంటాం. అందుకే ప్రతిరోజూ అల్పాహారం నుండి రాత్రి భోజనం వరకు ప్రతిదీ జాగ్రత్త తీసుకోవాలి. బెంగళూరు లాంటి నగరాల్లో అల్పాహారంగా పాస్తా తినడం సాధారణం. ఎందుకంటే ఉదయం జాబ్‌కి వెళ్లడం, పిల్లలను త్వరగా పాఠశాలకు పంపడం వంటి పనుల నుంచి టైమ్ సేవ్ చేయడానికి తక్షణ స్నాక్‌గా కూడా ఇది పని చేస్తుంది. పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? వంటి వివరాలు నిపుణుల మాటల్లో మీకోసం.. పాస్తాలోని గ్లైసెమిక్ కంటెంట్ డయాబెటిస్, బరువు పెరిగే ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ మీరు దీనిని ఉడికించి, చల్లబడిన తర్వాత రిఫ్రిజిరేటర్‌లో ఉంచి ఆ తర్వాత తీసుకుంటే మాత్రం ఆరోగ్యంపై దీని ప్రభావం అంతగా ఉండదు. పాస్తాను ఉడికించి కనీసం 7-8 గంటలు చల్లబరచడం వల్ల అది చాలా ఆరోగ్యకరమైనదిగా మారుతుది. మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మంచిది. పాస్తాను కనీసం 7-8 గంటలు చల్లబరచడం ద్వారా, దానిలోని రెసిస్టెంట్ స్టార్చ్ జీర్ణం కావడం సులభం అవుతుంది. వంటకం మొత్తం కేలరీల సంఖ్యను 30-50% తగ్గిస్తుంది. ఇది ఫైబర్ కంటెంట్‌ను కూడా పెంచుతుంది. ఇది డయాబెటిస్‌తో బాధపడేవారికి, బరువు తగ్గడానికి మంచిదని నిపుణులు అంటున్నారు. ఇది చిన్న ప్రేగులలో పిండి పదార్థం చక్కెరగా విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. దీంతో ఇది నేరుగా పెద్ద ప్రేగులోకి కదులుతుంది. ఇది పేగులోని మంచి బ్యాక్టీరియాను షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ (%ాజఖీూా%) ఉత్పత్తి చేయడానికి మరింత ప్రేరేపిస్తుంది. ఇది మొత్తం ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఉడికించిన పాస్తాను చల్లబరిచి తీసుకోవడం వల్ల తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. దీని వలన ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు సులభంగా జీర్ణమవుతాయి. భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరిచి, బయోటిక్‌గా పనిచేస్తుంది. అంతేకాకుండా ఇది ఊబకాయం, జీవక్రియ సిండ్రోమ్, గట్ ఆరోగ్యాన్ని నివారించడంలోనూ సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

# దంత్ కాంతికి ప్రజల్లో ఎందుకంత క్రేజ్! ఇతర టూత్‌పేస్ట్‌లకు దీనికి తేడా ఏంటంటే..?




పతంజలి దంత్ కాంతి టూత్‌పేస్ట్ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన బ్రాండ్‌లలో ఒకటి. దీనికి కారణం బాబా రాందేవ్ బ్రాండ్ ఇమేజ్, ఆయుర్వేద సంబంధితత, దంతాలను శుభ్రపరచడం, బలోపేతం చేయడం. సర్వే ప్రకారం, 89 శాతం మంది దీనికి విశ్వసనీయతను కలిగి ఉన్నారు. బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణ కంపెనీ పతంజలి ఆయుర్వేద 'దంత్ కాంతి' టూత్‌పేస్ట్ నేడు భారతదేశంలోని అతిపెద్ద బ్రాండ్‌లలో ఒకటి. నేడు దాని మార్కెట్ విలువ రూ.500 కోట్లకు పైగా ఉంది. సాధారణ ఇళ్లలో కనిపించే ఈ టూత్‌పేస్ట్‌ను ప్రజలు ఎందుకు ఇష్టపడతారనే దానిపై ప్రజలు చాలా ఆసక్తికరమైన సమాధానాలు ఇచ్చారు. పతంజలి దంత్ కాంతి సంస్థ తొలి ఉత్పత్తులలో ఒకటి. గతంలో ఇది టూత్ పౌడర్ గా ఉండేది, తరువాత దీనికి టూత్ పేస్టు రూపం ఇచ్చారు. ఇది మాత్రమే కాదు, పతంజలి టూత్‌పేస్ట్ మార్కెట్లో ఎంత మార్పు తెచ్చిందంటే, దేశంలోని ఇతర %ఖీవీజ+% కంపెనీలు ఆయుర్వేద ఆధారిత టూత్‌పేస్ట్‌ను విడుదల చేయాల్సి వచ్చింది. అందువల్ల దీన్ని ఇష్టపడిన వ్యక్తులు దానికి వివిధ కారణాలను చెప్పారు.

**బ్రాండ్ ఇమేజ్ కారణంగా పెరిగిన నమ్మకం**

పతంజలి ఆయుర్వేద బ్రాండ్ అంబాసిడర్ దాని వ్యవస్థాపకుడు బాబా రాందేవ్. పతంజలి దంత్ కాంతిని ప్రజల్లో ప్రాచుర్యం పొందడంలో ఆయన ఇమేజ్ చాలా సహాయపడింది. ఒక సర్వే ప్రకారం, 89 శాతం మంది పతంజలి దంత్ కాంతి బ్రాండ్ లాయల్టీ కోసం దానిని ఎంచుకుంటున్నారు. పతంజలి దంత్ కాంతికి చాలా మంది రిపీట్ కస్టమర్లు లేదా రిపీట్ యూజర్లు ఉన్నారని ఇది స్పష్టంగా చూపిస్తుంది. ఇది మాత్రమే కాదు, పతంజలి పట్ల బ్రాండ్ విధేయత 89 శాతం. ఇతర టూత్‌పేస్ట్ బ్రాండ్‌లకు ఈ లాయల్టీ 76 శాతం మాత్రమే. ఇది మాత్రమే కాదు, పతంజలి దంత్ కాంతిని కొనుగోలు చేయాలనే నిర్ణయం తీసుకోవడంలో బాబా రామ్‌దేవ్ ఇమేజ్ (బ్రాండ్ అంబాసిడర్) ఎంత ప్రభావాన్ని చూపుతుంది. దీనికి సంబంధించి 58 శాతం మంది బ్రాండ్ అంబాసిడర్ ఇమేజ్ చూసిన తర్వాత పతంజలి దంత్ కాంతిని కొనుగోలు చేయడానికి ప్రేరణ పొందారని నమ్ముతున్నారు. ఇతర బ్రాండ్లకు ఇది 32 శాతం.

**జనాలకు దంత్ కాంతి ఎందుకు ఇష్టం?**

పతంజలి దంత్ కాంతిలో ప్రజలకు ఇష్టమైనది ఏంటి అని ఆలోచిస్తే.. ఒక సర్వే ప్రకారం.. 41 శాతం మంది దీనిని ఇష్టపడుతున్నారు. ఎందుకంటే ఇది ఆయుర్వేదమైనది. 22 శాతం మంది దంతాలను తెల్లగా చేస్తుందని, 22 శాతం మంది దంతాలను బలోపేతం చేస్తుందని దీన్ని ఇష్టపడతారు. అయితే 15 శాతం మంది తాజా శ్వాస కోసం దీన్ని ఇష్టపడతారు. దంత్ కాంతిని ఉపయోగించిన తర్వాత వారి అనుభవానికి సంబంధించి సర్వే చేయబడిన వారిలో 36 శాతం మంది దానితో సంతృప్తి చెందినట్లు కనుగొనబడింది. అయితే 31 శాతం మంది చాలా సంతృప్తి చెందారు. ఇతర బ్రాండ్ల సంతృప్తి స్థాయి 30 శాతం ఉండగా, అధిక సంతృప్తి చెందిన వ్యక్తుల సంఖ్య 34 శాతంగా ఉంది. రెండింటికీ నిర్ణయించుకోలేని స్థితిలో ఉన్న వారి సంఖ్య 21-22 శాతం.

# దిగొస్తున్న పసిడి.. ఇవాళ్టి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే?



నేడు మే 26న భారతదేశ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.9,807లుగా ఉంది. అదే విధంగా 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.8,989లుగా ఉంది. ఇకపోతే, 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.7,355లు పలుకుతోంది. ఇకపోతే, దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. అటువంటి పరిస్థితిలో మీరు బంగారం, వెండి కొనాలని ఆలోచిస్తుంటే, లేదా బంగారం, వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్టయితే..ఇది మీకు సరైన సమయం అని చెప్పాలి. ఎందుకంటే%ొ"%ప్రస్తుతం పసిడి పరుగులకు చిన్న కళ్లెంపడినట్టుగా కనిపిస్తుంది. బంగారం, వెండి ధరలు ఏ రోజు కారోజు తగ్గినట్టే తగ్గి మళ్లీ అమాంతంగా పెరిగిపోతున్నాయి. కానీ, మే 26న గోల్డ్ రేట్ కాస్త దిగొచ్చింది. భారతదేశ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు కొనుగోలుదారులకు కాస్త ఊరటనిస్తున్నాయి. ఈరోజు ఇక్కడ బంగారం ధరలు తగ్గాయి. గత కొన్ని రోజులుగా బంగారం ధరలు పెరుగుతున్నాయి. స్వల్ప హెచ్చుతగ్గులు మినహా సామాన్యులకు అందనంత ఎత్తులోనే పుత్తడి ధరలు ఉంటున్నాయి. నేడు మే 26న భారతదేశ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.9,807లుగా ఉంది. అదే విధంగా 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.8,989లుగా ఉంది. ఇకపోతే, 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.7,355లు పలుకుతోంది.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి..**

ఉల్లి ఆకులలోని ఆరోగ్య రహస్యం తెలిస్తే.. అస్సలు విడిచిపెట్టరు..!

స్విట్జర్లాండ్‌లో దారుణం.. మంచుకొండల్లో ఐదుగురు స్కీయర్లు మృతి

ఇదెక్కడి ఘోరం.. చికెన్ ముక్క ఇరుక్కుని మహిళ మృతి

**వార్నీ.. ఏకంగా పెళ్లి కొడుకునే కిడ్నాప్ చేసిన డ్యాన్సర్లు..కారణం**

చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,040, 24 క్యారెట్ల ధర రూ.98,220 గా ఉంది.

హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,890, 24 క్యారెట్ల రేటు రూ.98,070 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

ఇకపోతే, భారతదేశ మార్కెట్లో నేటి వెండి ధర గ్రాము రూ.110.80లుగా కాగా, కిలో వెండి ధర రూ1,10,800గా పలుకుతోంది.

# ఓటీపీ లేకుండానే మీ బ్యాంకు అకౌంట్ ఖాళీ.. కొత్త రకం మోసం



సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులను అవలంబిస్తున్నారు. బ్యాంకులో భద్రత లోపం కూడా ఉండవచ్చు. అందుకే మీ డబ్బు, సమాచారాన్ని సురక్షితంగా ఉంచుకోవడానికి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండండి. ఏదైనా తప్పుగా అనిపిస్తే వెంటనే బ్యాంకును, పోలీసులను సంప్రదించండి. మీ జాగ్రత్త మీ అతిపెద్ద ఆయుధం. బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లో సైబర్ మోసం జరిగిన షాకింగ్ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇక్కడ సైబర్ దుండగులు లేని ఒక వ్యక్తికి చెందిన రెండు బ్యాంకు ఖాతాల నుండి రూ.5,07,343 దొంగిలించారు. సైబర్ నేరస్థులు ఇప్పుడు తెలివైనవారుగా మారారు.

**అసలు విషయం ఏమిటి?**

మహ్మద్ సమసుల్ ముజఫర్‌పూర్‌లోని మధురాపూర్ పటాహిలో నివసిస్తున్నాడు. అతనికి తెలియని నంబర్ నుండి కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి తనను తాను బంధన్ బ్యాంక్ ఉద్యోగిగా పరిచయం చేసుకున్నాడు. అలాగే తన పూర్తి చేయడానికి తన ఆధార్, పాన్ కార్డ్ వివరాలు అవసరమని చెప్పాడు. ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. తాను బ్యాంకుకు వెళ్లి చేస్తానని చెప్పాడు. అయినప్పటికీ, ఎటువంటి లేకుండా, మోసగాళ్లు అనేక విడతలుగా వారి ఖాతాల నుండి రూ.5 లక్షలకు పైగా విత్‌డ్రా చేసుకున్నారు.

**ఈ మోసాన్ని ఎలా నివారించాలి?**

సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులను అవలంబిస్తున్నారు. బ్యాంకులో భద్రత లోపం కూడా ఉండవచ్చు. అందుకే మీ డబ్బు, సమాచారాన్ని సురక్షితంగా ఉంచుకోవడానికి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండండి. ఏదైనా తప్పుగా అనిపిస్తే వెంటనే బ్యాంకును, పోలీసులను సంప్రదించండి. మీ జాగ్రత్త మీ అతిపెద్ద ఆయుధం. సైబర్ నేరస్థులు ఇప్పుడు %ూ్‌ూ% లేకుండా కూడా మోసం చేయవచ్చు. మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దు. మీ ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా లేదా పాస్‌వర్డ్‌ను ఫోన్ లేదా ఇమెయిల్ ద్వారా ఎవరితోనూ పంచుకోవద్దు.

కలర్ తనిఖీ చేయండి. ఎవరైనా బ్యాంకు నుండి వచ్చామని చెప్పుకుంటే, బ్యాంకు అధికారిక నంబర్‌కు కాల్ చేయడం ద్వారా తనిఖీ చేయండి.

అకౌంట్ పై ఒక కన్నేసి ఉంచండి. మీ బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను తనిఖీ చేస్తూ ఉండండి. ఈమెయిల్ హెచ్చరికలను ఆన్‌లో ఉంచండి.

మీకు ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయండి. మీకు ఏదైనా తెలియని కాల్ వస్తే లేదా ఏదైనా తప్పుడు లావాదేవీ జరిగినట్లు చూసినట్లయితే, బ్యాంకు, సైబర్ పోలీసులకు తెలియజేయండి.

ఆన్‌లైన్ బ్యాంకింగ్ కోసం బలమైన పాస్‌వర్డ్‌లు, రెండు-కారకాల ప్రామాణీకరణను ఉపయోగించండి.

# వారం రోజుల్లో ఆ టాటా ఈవీ కారు లాంచ్.. మైలేజ్ విషయంలో నో పోటీ..!




టాటా మోటర్స్ లవర్స్ ఎప్పటినుంచో ఆసక్తి ఎదురుచూస్తున్న ఈవీ ఎస్‌యూవీ హారియర్ గురించి కంపెనీ కీలక ప్రకటన చేసింది. ఈ ఈవీ కారు లాంచ్ తేదీని అధికారంగా ప్రకటించింది. భారతదేశంలో టాటా ఎలక్ట్రిక్ కార్లకు ఉన్న డిమాండ్ నేపథ్యంలో అత్యంత అధునాతన ఫీచర్లతో హారియర్ ఈవీను మార్కెట్‌లోకి లాంచ్ చేస్తామని పేర్కొంది. టాటా హారియర్ ఈవీ ఎస్‌యూవీ కారు జూన్ 3, 2025న ప్రారంభిస్తామని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ఈ కారును ప్రవేశపెట్టారు. హారియర్ ఈవీ కంపెనీకు సంబంధించిన యాక్టి ఈవీ ప్లస్ ప్లాట్‌ఫారమ్‌పై నిర్మించారు. జాగ్వార్ ల్యాండ్ రోవర్‌తో కలిసి అభివృద్ధి చేసిన ఓమేగా ఆర్కిటెక్చర్ ఆధారంగా ఈ కారు పని చేస్తుంది. ఈ ఎస్‌యూవీ డ్యూయల్ మోటార్ ఆల్-వీల్ డ్రైవ్ సిస్టమ్‌ను పొందుతుంది. హారియర్ ఈవీ దాదాపు 500 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ముఖ్యంగా ఈ కారును ఓ సారి ఫుల్‌గా చార్జ్ చేస్తే దాదాపు 500 కిలోమీటర్లు మైలేజ్ ఇస్తుందని కంపెనీ మొబిలిటీ ఎక్స్‌పోలో ప్రకటించింది. అయితే ఈ ఈవీ కారు బ్యాటరీ ప్యాక్‌నుకు సంబంధించిన సమాచారం పూర్తిగా వెల్లడించలేదు.

**ఫీచర్స్‌లో రారాజు**

హారియర్ ఈవీ లుక్ ప్రస్తుత హారియర్ (ఐసీఈ వెర్షన్) లాగానే ఉంటుంది. కానీ ఈవీ వెర్షన్‌కు మాత్రం కొన్ని ప్రత్యేక ఎలిమెంట్స్ జోడించారు. ఈ కారు ముందు భాగంలో పూర్తి వెడల్పుతో డీఆర్ఎల్ స్ట్రిప్‌ను యాడ్ చేశారు. నిలువు స్లాట్‌లతో గ్రిల్, బ ం ఎ ం ల ం ఆకట్టుకుంటాయి. ఏరో స్టైల్ అల్లాయ్ వీల్స్, ఇంటిగ్రేటెడ్ ఎల్ఈడీ టెయిల్ లైట్ సెటప్, ఈవీ బ్యాడ్జింగ్, డ్యూయల్-టోన్ కలర్ ఆప్షన్ అమితంగా ఆకర్షిస్తున్నాయి. ఇక ఇంటీరియర్ విషయానికి వస్తే ఫ్లోటింగ్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఫోర్ స్పోక్ స్టీరింగ్ వీల్, డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, ఆర్కడే ఈవీఇంటర్‌ఫేస్‌తో యాప్‌లు, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, వైర్‌లెస్ ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో వంటి ఫీచర్లు యూజర్లను ఆకట్టుకుంటాయిన కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ కారులో ముఖ్యంగా వెంటిలేటెడ్ ఎలక్ట్రిక్ అడ్జస్టబుల్ సీట్లు, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఆటో హోల్డ్, పనోరమిక్ సన్‌రూఫ్, జేబీఎల్ సరౌండ్ సౌండ్ సిస్టమ్, లెవల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్, క్లౌడ్ ఆధారిత టెలిమాటిక్స్ వంటి ఫీచర్లు ఈ కారును ఇతర కారు నుంచి ప్రత్యేకంగా నిలుపుతున్నాయి.

**టాటా హారియర్ ఈవీ ధర**

టాటా హారియర్ ఈవీ ధర రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఈవీ ఎస్‌యూవీ మహీంద్రా ఎక్స్‌యూవీ.ఈ9 వంటి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలతో నేరుగా పోటీపడుతుంది. ఇప్పటికే టియాగో ఈవీ, టైగోర్ ఈవీ, పంచ్ ఈవీ, నెక్సాన్ ఈవీ, కర్వ్ ఈవీ వంటి కార్లను రిలీజ్ చేసిన టాటా కంపెనీ ఈవీ కార్ల సరసన హారియర్ ఈవీ చేరనుంది. అలాగే టాటా కంపెనీ త్వరలో సయేరా ఈవీను కూడా ప్రారంభించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# కేంద్రం బిగ్ షాక్.. ఈ నంబర్లపై యూపీఐ లావాదేవీలు నిలిపివేత!




ఒక వ్యక్తి అంత హై-రిస్క్ మొబైల్ నంబర్‌లో యూపీఐ లావాదేవీ చేయడానికి వెళితే, ఆ యూపీఐ యాప్ ఆటోమేటిక్‌గా ఆ లావాదేవీలన్నింటినీ ఆపి బ్లాక్ చేస్తుంది. కస్టమర్‌కు మరో హెచ్చరిక సందేశం పంపిస్తుంది. అలాగే యూపీఐ ద్వారా మీడియం-రిస్క్.. భారత ప్రభుత్వం ఒక పెద్ద ప్రకటన చేసింది. ఇప్పటి నుండి అనేక మొబైల్ నంబర్లకు చెల్లింపులు చేయలేరు. దేశంలోని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆర్థిక మోస ప్రమాద సూచిక సాంకేతికతను ప్రవేశపెట్టింది. ఈ సేవ అన్ని మొబైల్ నంబర్‌లను విశ్లేషిస్తుంది. వాటిలో ఇది అధిక-రిస్క్ మొబైల్ నంబర్‌లపై యూపీఐ లావాదేవీలను బ్లాక్ చేస్తుంది. దేశంలో ఆర్థిక నేరాలను గుర్తించి నిరోధించడానికి ఈ కొత్త సాధనాన్ని రూపొందించామని ప్రభుత్వం తెలిపింది. 'దేశంలో సురక్షితమైన ఆర్థిక లావాదేవీలను నిర్ధారించడానికి రూపొందించబడిన ఒక పెద్ద డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌లో ఈ కొత్త వ్యవస్థ భాగం' అని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలకు యూపీఐ లావాదేవీల నష్టాలను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. వీటిలో ఫ్హశీఅవూవ, దీఖ్తుఖీఖ్రూ, వంటి పెద్ద కంపెనీలు ఉన్నాయి. భారతదేశంలోని మొత్తం యూపీఐ లావాదేవీలలో 90 శాతం ఈ ప్లాట్‌ఫామ్‌లకే పరిమితం అయ్యాయి. ఈ ఎఫ్ఆర్ఐ వ్యవస్థ ప్రాథమికంగా ఏదైనా సైబర్ నేరంలో పాల్గొన్న లేదా ధృవీకరణ ప్రక్రియకు ప్రమోట్ చేయబడని లేదా నియంత్రణ సంస్థ నియమాలను ఉల్లంఘించిన మొబైల్ నంబర్‌లను గుర్తిస్తుందని టెలికాం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సాంకేతికత ఈ సంఖ్యలన్నింటినీ రిస్క్ ఆధారంగా ఈ క్రింది విధంగా విభజిస్తుంది. మీడియం, హై, సీరియస్‌లీ హై. ఈ విభజన నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డేటా (%ఖూ×% లావాదేవీలు) ప్రకారం జరుగుతుందని తెలిపింది. ఈ విభజన జాబితా అన్ని వాటాదారులకు రియల్-టైమ్ ప్రాతిపదికన పంపిస్తుంది. ప్రమాదకర మొబైల్ నంబర్లను త్వరగా గుర్తించడం సులభం అవుతుంది. ఒక వ్యక్తి అంత హై-రిస్క్ మొబైల్ నంబర్‌లో యూపీఐ లావాదేవీ చేయడానికి వెళితే, ఆ యూపీఐ యాప్ ఆటోమేటిక్‌గా ఆ లావాదేవీలన్నింటినీ ఆపి బ్లాక్ చేస్తుంది. కస్టమర్‌కు మరో హెచ్చరిక సందేశం పంపిస్తుంది. అలాగే యూపీఐ ద్వారా మీడియం-రిస్క్ నంబర్‌కు డబ్బు పంపేటప్పుడు కస్టమర్‌లకు హెచ్చరిక సందేశం పంపిస్తుంది. లావాదేవీని మాన్యువల్‌గా పూర్తి చేయమని అడుగుతారు.

# ఇండియన్ స్టార‌ప్‌తో జతకట్టిన యమహా.. త్వరలో ఈవీ రంగంలోకి ఎంట్రీ?

భారతదేశంలో ఈవీ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. ప్రతి నెలా ఏదో ఓ కంపెనీ కొత్త ఈవీ స్కూటర్‌ను మార్కెట్‌లోకి లాంచ్ చేస్తుంది. దేవంలో టాప్ మోటర్ కంపెనీలుగా వెలుగొందుతున్న అన్ని కంపెనీ తమ ఈవీ వెర్షన్లను లాంచ్ చేశాయి. ఈ నేపథ్యంలో యమహా కూడా ఈవీ వెర్షన్ లాంచ్ చేసేందుకు భారతీయ స్టార్టప్ కంపెనీ రివర్ ఇండీతో జతకట్టింది. యమహా కంపెనీ త్వరలో రివర్ ఇండి ఆధారంగా సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లో విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని నిపుణులు చెబతున్నారు. రాబోయే యమహా ఈవీకు ఆర్‌వై 01 అనే కోడే నేమ్ కూడా ఉంది. రివర్ ఇండి ఈవీ స్కూటర్ మాదిరిగానే బ్యాటరీ నిర్వహణ వ్యవస్థ, పవర్ ట్రెయిన్‌ను ఉపయోగిస్తుందని పలు నివేదికల ద్వారా స్పష్టమైంది. జపాన్‌కు చెందిన యమహా మోటార్ కంపెనీ ఫిబ్రవరి 2024లో రివర్ ఇండి కంపెనీ సుమారు 40 మిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టింది. రివర్ ఇండీ భాగస్వామ్యంతో కొత్త యమహా ఆర్‌వై01 ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ పండుగ సీజన్‌తో ఉత్పత్తి ప్రారంభించి ఈ సంవత్సరం చివరి నాటికి లాంచ్ అవుతుందని భావిస్తున్నారు. ఈ కొత్త ఈవీ భారతదేశం, అమెరికా, యూరప్లోని యమహా గ్లోబల్ ఇంజనీరింగ్ బృందాలు అభివృద్ధి చేస్తున్నాయి. యమహా డిజైన్ మరియు బ్రాండ్ ఎథోస్‌తో వచ్చే ఈ స్కూటర్ లాంచ్ అయినా ఇంజనీరింగ్, టెస్టింగ్, పరిశోధన, అభివృద్ధి, అన్నీ రివర్ కంపెనీ ద్వారా నిర్వహిస్తారు. డిజైన్ ఫైనల్ అయిన తర్వాత యమహా ఆర్‌వై ఈవీ స్కూటర్‌ను బెంగళూరులోని రివర్ కంపెనీ తయారు చేస్తుంది. ఇక్కడి నుంచే ఈ స్కూటర్ ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేస్తారు. దీని వల్ల దేశంలో ఉత్పత్తి పరిమాణం పెరుగడంతో ఖర్చులు నియంత్రణలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు యమహా వంటి గ్లోబల్ కంపెనీ పవర్ ట్రెయిన్, ఇంజనీరింగ్, బ్యాటరీ ఇంటిగ్రేషన్, టెస్టింగ్తో కూడిన భారతీయ ఎలక్ట్రిక్ వాహన స్టార్టప్‌ను విశ్వసించడం శుభపరిణామమని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల కోసం పెరుగుతున్న పరిశోధన, అభివృద్ధి, తయారీ సామర్థ్యాలకు నిదర్శనంగా ఈ భాగస్వామ్యంగా సాక్ష్యంగా నిలుస్తుందని నివేదికల్లో స్పష్టం చేస్తున్నారు. యమహా ఆర్‌వై 01 భారతదేశంలో ప్రారంభిస్తే టీవీఎస్ ఐక్యూబ్, ఏథర్ రిజ్టా, బజాజ్ చేతక్, హీరో విడీ వీ1 వంటి ఈవీ స్కూటర్లకు గట్టి పోటినిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# ఇండియాలో స్టార్ లింక్ ఇంటర్నెట్ ప్లాన్ల ధరలు ఎలా ఉన్నాయో చూశారా

ఎలాన్ మస్క్ యాజమాన్యంలోని స్టార్‌లింక్, భారతదేశంలో తన ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవలను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఈ సేవలు 600 నుంచి 700 వరకు బ్యాండ్‌విడ్త్‌ను అందించనున్నాయి. అయితే వీటి ప్లాన్స్ ఎలా ఉన్నాయి, ధరల పరిస్థితి ఏంటనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్, ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవల ద్వారా ప్రపంచవ్యాప్తంగా కనెక్టివిటీని అందిస్తోంది. ఈ క్రమంలో భారతదేశంలో త్వరలో తన కార్యకలాపాలను ప్రారంభించనున్న (%్ఖుతీశ్రీఅఅ ×అఙఖు జూతీఅఎఱఅస్త్ర%) స్టార్‌లింక్, అత్యాధునిక సాంకేతికతతో అతి తక్కువ ధరల్లో హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను అందించనుంది. టెలికమ్యూనికేషన్ శాఖ వర్గాల ప్రకారం, స్టార్‌లింక్ 12 నెలల్లో 600 నుంచి 700 (గిగాబైట్స్ పర్ సెకండ్) బ్యాండ్‌విడ్త్‌తో భారత మార్కెట్లోకి అడుగుపెట్టనుంది. ఈ సేవలు ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఇంటర్నెట్ వినియోగాన్ని విప్లవాత్మకంగా మార్చనున్నాయి.

**భారతదేశంలో స్టార్‌లింక్ ప్లాన్ రేట్లు**

స్టార్‌లింక్ భారత మార్కెట్‌లో సరసమైన ధరలతో పోటీపడనుందని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రారంభ ప్రమోషనల్ ఆఫర్‌లో నెలకు కేవలం రూ.840 (%వి%10) ధరకే అపరిమిత డేటా అందించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ ధర దేశీయ టెలికాం దిగ్గజాలైన జియో, ఎయిర్‌టెల్‌లతో పోలిస్తే తక్కువగా ఉండటం విశేషం. అయితే, ఈ ధర ప్రారంభ ఆఫర్‌కు మాత్రమే పరిమితం కావచ్చు. రెగ్యులర్ ప్లాన్‌లు కొంత ఎక్కువ ధరలో ఉండవచ్చని అంచనా.

**లైట్ ప్లాన్‌ను**

ఉదాహరణకు సమీప దేశమైన భూటాన్‌లో స్టార్‌లింక్ రెసిడెన్షియల్ లైట్ ప్లాన్‌ను రూ.3,000, స్టాండర్డ్ రెసిడెన్షియల్ ప్లాన్‌ను రూ.4,200కు అందిస్తోంది. ఇవి వరుసగా 23-100 %వీఎజూం, 25-110 వీఎజూం% వేగాలను అందిస్తాయి. భారతదేశంలో కూడా ఇలాంటి సరసమైన ప్లాన్‌లను అందించే అవకాశం ఉంది. అదనంగా, వినియోగదారులు స్టార్‌లింక్ కిట్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీని ధర సుమారు రూ.20,000- రూ.30,000 వరకు ఉండవచ్చని నివేదికలు చెబుతున్నాయి.

**స్టార్‌లింక్ ప్రత్యేకతలు**

సాంప్రదాయ ఇంటర్నెట్ సేవలు వైర్‌లెస్ లేదా ఫైబర్ కేబుల్స్‌పై ఆధారపడితే, స్టార్‌లింక్ ఉపగ్రహాల ద్వారా నేరుగా ఇంటర్నెట్‌ను అందిస్తుంది. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో, ఎడారుల్లో లేదా పర్వత ప్రాంతాల్లో కూడా మంచి నెట్ కనెక్టివిటీని పొందవచ్చు. స్టార్‌లింక్ ఇంటర్నెట్ వేగం 100-200 వరకు ఉంటుందని, భవిష్యత్తులో ఇది 600-700 %+ఎజూం% బ్యాండ్‌విడ్త్‌తో అత్యధిక వేగాన్ని అందిస్తుందని ఆయా వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే స్టార్‌లింక్ 125 దేశాల్లో 50 లక్షల మందికి పైగా వినియోగదారులకు సేవలను అందిస్తోంది.

**భవిష్యత్తు అవకాశాలు**

స్టార్‌లింక్ భారతదేశంలో సేవలను ప్రారంభించడానికి ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో వంటి దేశీయ టెలికాం సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా వినియోగదారులకు మెరుగైన కస్టమర్ సేవలు, సులభమైన ఇన్‌స్టాలేషన్ అందుబాటులో ఉంటాయి. స్టార్‌లింక్ భారతదేశంలో 2030 నాటికి 57 లక్షల కొత్త వినియోగదారులను లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలో 5%+% విస్తరణతో పాటు, స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ డిజిటల్ విప్లవానికి మరింత ఊపునిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, వ్యాపార రంగాల్లో ఇది గణనీయమైన మార్పులను తీసుకురానుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332